చురక

ప్రజలింకా గొర్రెలైతే
పవరంతా తోడేళ్లదే
బతుకంతా వెంటాడే
బలిపీఠం కూడల్లదే.

నిత్యం ఇక పరిపాలన
నియంతృత్వ కాపర్లదే
ప్రజాస్వామ్య హక్కులను
పాతిపెట్టే టాపర్లదే

-వేల్పుల నారాయణ

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 29-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:178 పేజీలు:6 వెల: రూ.1/-

ఎంబీఏ ప్రవేశానికి 'జిప్‌మ్యాట్" నోటిఫికేషన్ విడుదల!

హైదరాబాద్, మార్చి 27:ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బోధ్ గయా, జమ్మూ సంయుక్తంగా అందించే ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాయింట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (జిప్‌మ్యాట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

ఇంటర్ అర్హతతో ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సులో చేరవచ్చు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 22లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు దరఖాస్తు రుసుముగా రూ.2000 చెల్లించాలి. ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 6న నిర్వహించే పరీక్ష ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న రేవంత్

మహబూబ్‌నగర్, మార్చి 28:మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోడంగల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల కోటా శాసనమండలి ఉప ఎన్నిక కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది. ఇక, ఎన్నికల బరిలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ పోటీలో ఉన్నారు. బ్యాలెట్ పత్రాల ద్వారా తమ ఓటు హక్కును స్థానిక సంస్థల ఓటర్లు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో 1439 మంది స్థానిక సంస్థల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 888 మంది ఎంపీటీసీలు, 83 మంది జెడ్పీటీసీలు, 449 మంది కౌన్సిలర్లు 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్నారు.

ఏప్రిల్ ఒకటి వరకు కేజ్రీవాల్ కస్టడీని పొడిగింపు

న్యూ ఢిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మద్యం పాలసీ కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. కస్టడీ గడువు ముగియడంతో ఆయనను ఈడీ కోర్టు ఎదుట హాజరుపరిచింది. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్, ఈడీ వాదనలు వినిపించాయి. ఈడీ విజ్ఞప్తి మేరకు కోర్టు ఏప్రిల్ ఒకటి వరకు కస్టడీని పొడిగిస్తూ తీర్పును వెలువరించింది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్ వాంగ్మూలం ఇస్తూ.. సీబీఐ ఆగస్టు 17, 2022న కేసు నమోదు చేసిందని తెలిపింది. ఈడీ 2022 ఆగస్టు 22న ఈసీఐఆర్ దాఖలు చేసిందని తెలిపారు. నన్ను అరెస్టు చేసినా.. ఇప్పటి వరకు ఏ కోర్టు దోషిగా తేల్చలేదన్నారు. తనను ఎందుకు అరెస్టు చేశారని అడగాలనుకుంటున్నానన్నారు. కేవలం నలుగురి ప్రకటనల్లోనే తన పేరు కనిపించిందని చెప్పారు. ఈడీ రూ.100కోట్ల ఆరోపణలు చేస్తున్నాంన్నారు. ఈడీ విచారణ తర్వాతే అసలైన మద్యం కుంభకోణం ప్రారంభమైందని కేజ్రీవాల్ ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడమే ఈడీ లక్ష్యమని.. ఈడీ బెదిరింపులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈడీ దోపిడీ రాకెట్ సాగుతోందని కేజ్రీవాల్ అన్నారు. కేజ్రీవాల్ ప్రకటనను ఈడీ వ్యతిరేకించింది. గోవా ఎన్నికలకు హవాలా ద్వారా డబ్బులు వినియోగించారని ఈడీ తెలిపింది. కేజ్రీవాల్ మొత్తం విచారణను గందరగోళానికి గురి చేయాలనుకుంటున్నారని.. ఈ అంశం ఇంకా దర్యాప్తు దశలోనే ఉందని ఈడీ పేర్కొంది. గోవా ఎన్నికలకు రూ.100 కోట్ల సొమ్మును ఆమ్ ఆద్మీ పార్టీకి అందినట్లుగా ఈడీ ఆరోపించింది. మొబైల్ డేటాను రికవరీ చేసినట్లు ఈడీ పేర్కొంది. పలు డివైజ్‌లలో ఉన్న డేటా ను రికవరీ చేయాల్సి ఉంది పేర్కొంది.

చచ్చుబడ్డ 44 ప్రాజెక్టులకు జీవం - సీఎం రేవంత్‌రెడ్డి సరికొత్త ఎత్తుగడలు

హైదరాబాద్, మార్చి 28:సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు కదులుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భారీ, మధ్యతరహాకు చెందిన 44 ప్రాజెక్టులపై నిపుణులు క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రారంభించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నీటిపారుదల శాఖ ఈఎన్సీ జనరల్ అనీల్ కుమార్ కడెం ప్రాజెక్టు నుంచి క్షేత్ర స్థాయి పర్యటనకు శ్రీకారం చుట్టారు. కడెం సమాంతర ప్రాజెక్టు అంశాన్ని పరిశీలించడంతో పాటు.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రతిప్రాజెక్టులను అధ్యయనం చేసి వాటి పునరుద్ధరణకు సాధ్య అసాధ్యాలను పరిశీలిస్తున్నారు. అనేక సంవత్సరాల నుంచి పనులు నిలిచిపోయిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ, కడ్డెం సమాంతర ప్రాజెక్టులకు ఇందులో తొలి ప్రాధాన్యం లభించనుంది.

గత ప్రభుత్వంలో లక్షల కోట్లు ఖర్చు అయినా లక్ష్యం నెరవేరక అనేక సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల విస్తరణ పేరుతో అంచనా వ్యయాలు పెంచిన పరిస్థితి తెలంఆణ వ్యాప్తంగా ప్రాజెక్టుల్లో కనిపిస్తోంది. చిన్నపాటి వరదవచ్చినా ముంపునకు గురికావడంతో పాటు.. ప్రాజెక్టు పైనుంచి నీరు ప్రవహిస్తున్నా, గేట్లు మోరాయించినా నాటిప్రభుత్వం స్పందించక పోవడంతో కడెం ప్రాజెక్టు పరిస్థితి ఇప్పటికీ ఆందోళన కరంగానే ఉంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కడెం ప్రాజెక్టు పునరుద్ధరణతో పాటు.. సమాంతర ప్రాజెక్టు నిర్మించే ప్రతిపాదనలను తెరపైకి తెచ్చింది.

వరదలకు కడెం అతలాకుతలం..

అయితే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ చేపట్టనున్నట్లు ప్రకటించి అంచనావ్యయం నిర్ధేశించినా క్షేత్ర స్థాయిలో పనులు జరగలేదు. 1944లో నాటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కొండలను సరిహద్దులుగా చేసి 25 వేల హెక్టార్లకు సాగునీరు అందించేందుకు గోదావరి ఉపనది కడెంపై బహుళార్థక సాధక ప్రాజెక్టు కడెంను నిర్మించారు. 18 గేట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టు 1958, 1995, 2022లో భారీ వరదలకు అతలాకుతలమైంది. రిపేర్లు జరగకపోవడంతో 2023లో వచ్చిన వరదలకు గేట్లు తెరుచుకోలేక ప్రాజెక్టు పైనుంచి నీరు ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలు తల్లడిల్లాయి.

తాత్కాలిక రిపేర్లతో సరి..

ఈ నేపథ్యంలో తాత్కాలిక చర్యలు చేపట్టిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగేట్లు బిగించేందుకు నిధులు కేటాయించినా పనులు పూర్తి కాలేదు. అయితే.. నీటి లభ్యత పుష్కలంగా ఉండటంతో సమాంతరంగా మరో ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదిస్తూ ఇచ్చిన మంజూరు అంచనా వ్యయం పెరిగి ?1323. 65 కోట్లకు చేరుకుంది. అయినా.. ఈ సమాంతర ప్రాజెక్టుకు తట్టెడు మట్టి ఎత్తిపోయలేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇంజనీరింగ్ డిజైన్లను పరిశీలించి సీడబ్ల్యూసీకి పంపించగా సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. దీంతో కడెం ప్రాజెక్టుకు సమాంతరంగా ప్రాజెక్టు నిర్మించే అంశాలను డిజైన్లను, భూసేకరణ, కడెం ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం క్షేత్ర స్థాయిలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ బృందాలు ఈఎన్సీ అనీల్ కుమార్ నేతృత్వంలో పరిశీలించాయి.

సమాంతర బహుళార్థక ప్రాజెక్టు..

కడెం ప్రాజెక్టు డ్యామ్ ఎగువన 51 కిలో మీటర్ల ప్రాంతంలో కుప్తి దగ్గర కడెంకు సమాంతరంగా బహుళార్థక సాధక ప్రాజెక్టు నిర్మించేందుకు అధికార బృందం క్షేత్ర స్థాయి పరిశీలన చేసింది. ఆదిలాబాద్ జిల్లా నేరేడుకొండ ప్రాంతంలో స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలను సిద్ధం చేస్తోంది. 5.36 టీఎంసీల సామర్థ్యంతో నేరేడికొండ ప్రాంతంలో కుప్తి దగ్గర ప్రాజెక్టును నిర్మిస్తే కడెం రిజర్వాయర్ ప్రవాహాలు క్రమబద్ధీకరణ చేయవచ్చనే నిపుణుల సలహాలను పరిగణలోకి తీసుకుని ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా, పరిపాలనా పరమైన అనుమతులు తీసుకుని త్వరితగతిన భూసేకరణ చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అలాగే.. కడెం ప్రాజెక్టు గేట్లను ఆధునీకరించేందుకు యుద్ధప్రాతిపాదికన పనులు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. కడెంకు సమాంతరంగా ప్రాజెక్టును నిర్మిస్తే ప్రవాహాల క్రమబద్ధీకరణతో పాటుగా 30 నుంచి 40 వేల ఎకరాల భూమి అదనంగా సాగులోకి రానుందని ఇంజనీరింగ్ నిపుణులు తెలిపారు.

ఢిల్లీ యాత్రలు మాని.. పంట పొలాలకు రండి.. కేటీఆర్

హైదరాబాద్, మార్చి 28:రైతు ప్రభుత్వమని ప్రగల్భాలు పలికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్రలు మాని రైతులు నష్టపోయిన పంట పొలాలు పరిశీలించాలని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ డిమాండ్ చేశారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లిలో ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించారు.

అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే 14సార్లు ఢిల్లీ యాత్రకు వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించే సమయం లేకపోవడం దారుణమన్నారు. ఎన్నో దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని నట్టేట ముంచిందన్నారు. రైతంగానికి సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వం చేతగానితనం వల్ల రాష్ట్రంలో 15లక్షల ఎకరాల వంట నష్టం జరిగిందన్నారు.

నైతిక బాధ్యత వహిస్తూ అన్నం పెట్టే రైతాంగానికి ఎకరానికి 25వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9వ తేదీన 2లక్షల రుణమాఫీ చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి వెంటనే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. బ్యాంకుల ద్వారా లీగల్ నోటీసులు రైతాంగానికి పంపించి వారిని గోన పెడుతున్నారన్నారు. ప్రస్తుతం నెలకొన్న కరువు కాలం తెచ్చింది కాదని కాంగ్రెస్ పార్టీ తెచ్చిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద మూడు పిల్లర్లు పొంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై కడుపు మంటతో మరమ్మత్తులు చేయకపోవడం వల్ల లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుందన్నారు. కాపర్ డ్యాం నిర్మించి నీటిని పంపింగ్ చేయాల్సింది పోయి, అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో 200మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా రైతు భరోసా ద్వారా ఎకరానికి 15వేల రూపాయలు అందించాలన్నారు. రైతు కూలీలకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నిర్లక్ష్య విధానాలతో ఆగమైపోతున్న రైతులు: కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 28:కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య విధానాల వల్ల రైతులు ఆగమైపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సారంపల్లిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను కేటీఆర్ పరిశీలించారు. పంటల నష్టంపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల్లో భరోసా నింపడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు.

డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పటిరకు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు కేసీఆర్ సర్కార్ రూ.7 వేల కోట్లు సిద్ధంచేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పంటసాయాన్ని ఆపిందని చెప్పారు. తాము రైతుల కోసం ఉంచిన డబ్బులను కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చిందన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, చివరికి వారిని కూడా వెనాం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను రిపేర్ చేయడానికి రేవంత్ రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు.

ప్రశాంతంగా ముగిసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక.. 99.86 శాతం పోలింగ్ నమోదు

మహబూబ్‌నగర్, మార్చి 28: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో 99.86 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం1439 మందికి గానూ 1437 మంది స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌కర్నూలు,నారాయణపేట కేంద్రాల్లో ఇద్దరు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం 10 పోలింగ్ కేంద్రాలకు గానూ 8 కేంద్రాల్లో 100 శాతం ఓటింగ్ నమోదైంది.

ఏప్రిల్ 2వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేసి కల్వకుర్తిలో ఎమ్మెల్సీగా గెలవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ నుంచి మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో ఉన్నారు.

ఇంటర్ కాలేజీలకు సెలవులు..

హైదరాబాద్, మార్చి 27:తెలంగాణలోని ఇంటర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు సెలవులు ప్రకటించింది. ఈ నెల 30వ తేదీ నుంచి మే 31వ తేదీ దాకా సెలవులు కొనసాగనున్నాయి. మళ్లీ జూన్ 1వ తేదీన కాలేజీలు తెరుచుకో నున్నాయి. ఈ సెలవులు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ ఇంటర్మీడియట్ కాలేజీలకు వర్తించను న్నాయి. ఇంటర్ బోర్డు ఆదేశాలను ఉల్లంఘించి కాలేజీలను నిర్వహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా అడ్మిషన్లు తీసుకోవాలని, ఆ తేదీలను ప్రకటించినప్పుడే ప్రవేశాల ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

శివసేనలో చేరిన బాలీవుడ్ నటుడు గోవిందా

న్యూఢిల్లీ, మార్చి 28:బాలీవుడ్ సీనియర్ నటుడు గోవిందా మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. గురువారం శివసేన పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ఏక్‌నాథ్ షిండే గోవిందాకు పార్టీ కండువా కప్పి

శివసేనలోకి ఆహ్వానించారు. 2004లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా ఎన్నికైన గోవిందా 2009 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడు. అనంతరం చాలా రోజులుగా రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చాడు. ఇక తాజాగా మళ్లీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తూ.. శివసేనలో చేరారు. అయితే గోవిందా నార్త్ ముంబై నుంచి శివసేన ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉంది.

న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలపై న్యాయవాదుల ఆందోళన

-సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సుమారు 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ

న్యూ డిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సుమారు 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ రాశారు. న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ లేఖ రాశారు. న్యాయస్థానాల కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని లేఖలో పేర్కొన్నారు. లేఖ రాసిన వారిలో ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, మనన్ కుమార్ మిశ్రా, ఆదిష్ అగర్వాల్, చేతన్ మిట్టల్, పింకీ ఆనంద్, హితేష్ జైన్, ఉజ్వల వార్, ఉదయ్ హోల్లా, స్వరూవ మాచతుర్వేది, సహా దేశవ్యాప్తంగా 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ రాశారు. న్యాయవ్యవస్థ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందని లేఖలో ఈ లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని 'ప్రత్యేక బృందాలు' న్యాయ ప్రక్రియను ప్రభావితం చేయడానికి.. కోర్టు నిర్ణయాలను ప్రభావితం చేయడానికి 'కొన్ని ప్రత్యేక బృందాలు' ప్రయత్నిస్తున్నాయని న్యాయవాదులు ఆరోపించారు.రాజకీయ ఉద్దేశాలతో ఈ వర్గాలు నిరాధార ఆరోపణలు చేస్తూ న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని లేఖలో ఆరోపించారు. న్యాయవ్యవస్థపై తప్పుడు కథనాలను ప్రచారం చేయడంతో పాటు, ప్రస్తుత విచారణలను కించపరచడం.. న్యాయస్థానాలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని న్యాయవాదులు లేఖలో ప్రస్తావించారు. న్యాయవ్యవస్థను ప్రభావితం చేయడానికి, న్యాయస్థానాలను అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ సమగ్రతను కాపాడేందుకు ఈ దాడులకు వ్యతిరేకంగా రక్షణ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను కోరారు. సవాళ్లను పరిష్కరించడంలో నిర్ణయాత్మక నాయకత్వాన్ని కోరుతూ.. ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభంగా ఉండేలా న్యాయవ్యవస్థకు మద్దతుగా ఐక్యంగా నిలబడాలని లేఖలో న్యాయవాదు కోరారు

రెండో దశ ఎన్నికల్లో భాగంగా 88 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: సార్వత్రిక సమరంలో రెండో విడుత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సుదీర్ఘంగా సాగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే మొదటి విడుత నామినేషన్ల గుడువు ముగిసింది. గురువారం ఉదయం రెండో దశ ఎన్నికల్లో భాగంగా 88 స్థానాలకు నోటిఫికేషన్‌ను ఈసీ విడుదల చేసింది. వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రెండో విడుతలో ఔటర్ మణిపూర్‌లోని ఒక సీటుతోపాటు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఎంపీ స్థానాల్లో ఏప్రిల్ 26న పోలింగ్ జరుగనుంది.ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. జమ్ము కశ్మీర్ మినహా 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 5న జరుగనుంది. జమ్మలో మాత్రం ఏప్రిల్ 6న నామపత్రాలను పరిశీలించనున్నారు. రెండో విడతలో అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, జమ్ముకశ్మీర్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్తాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. వీటితోపాటు మహారాష్ట్రలోని అకోలా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం, రాజస్తాన్‌లోని భాగిడోరా అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయి.

నేటి కందం- నేటికీ అందం

క్రూరులగు పాలకులపై
తీరుగను సిపాయిలెల్ల తిరుగబడంగన్
భారత స్వాతంత్ర్య సమర
మారంభము జరిగినట్టి యాదిన మిదియే

(29-3-1857 మొదటిసారిగా మంగళ్ పాండే ఆంగ్లేయులపై తిరుగబడిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

సుగుణ సాహితి సమితి-సిద్ధిపేట.

ఉగాది బాలల కథల పోటీ-2024 ఫలితాలు

బాలల్లో సాహిత్యాభిరుచిని పెంపొందించడానికి, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి సిద్ధిపేట జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు కథల పోటీ నిర్వహించాలనే మా ప్రయత్నానికి మంచి స్పందన లభించింది. మొత్తం 270 కథలు పోటీకి వచ్చాయి. ఈ పోటీలో ఉత్సహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు. న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ప్రముఖ రచయిత్రి, బాలసాహితివేత్త డా॥ నీరజ అమరవాది గారికి ప్రత్యేక ధన్యవాదములు.

బహుమతి పొందిన కథల వివరాలు

ప్రథమ బహుమతి (1500/- నగదు)
'ఉచితం' ఉచితం కాదు : పి. అభిలాష్ (ప్రా.ఉ.పా. చందాపూర్)

ద్వితీయ బహుమతులు (1000/- నగదు)
ప్లాస్టిక్ పలస నష్టాలు : జి. నిహారిక (జ.ప.ఉ.పా.ఘనపురం)
పట్టుదల : పి. అసీఫా (జ.ప.ఉ.పా.ముబారస్‌పూర్)

తృతీయ బహుమతులు (500/- నగదు)
సహనత్వం : పి. వైష్ణవి (జ.ప.ఉ.పా. జక్కాపూర్)
బుద్ధిబలం : జి. ప్రణయ్ చంద్ర (జ.ప.ఉ.పా. చిన్నకోడూర్)
ఏది ముఖ్యం : జె. నిరీక్షిత (జ.ప.ఉ.పా. వెంకట్రావ్‌పేట)

ప్రోత్సాహక బహుమతులు (300 /- నగదు)
1. చరవాణి మహిమ : వై. స్రావణి (ఆదర్శ పాఠశాల, బెజ్జంకి)
2. అనాథ బాలుడు : యు. మాధురి (జ.ప.ఉ.పా. ఖమ్మంపల్లి)
3. లక్ష్యం : పి. అభిరామ్ (జ.ప.ఉ.పా.రామంచ)
4. అనుభవంతో విద్య : వై. సహస్ర (శ్రీ చైతన్య టెక్నో స్కూల్, సిద్దిపేట)
5. నిర్లక్ష్యం : ఎ. శృతి (జ.ప ఉ.పా శనిగరం)
6. మీరు కూర్చోండి : బి. దివ్య (జ.ప.ఉ.పా. కుకునూర్‌పల్లి)
7. మంచి మలుపు : బి. రుచిత్ (జ.ప.ఉ.పా గుజ్జులగొంది)
8. ధైర్యమే జీవితం : యం. పరుడ్‌తేజ్ (మెరీడియన్ హైస్కూల్, సిద్దిపేట.)
9. బికమత్యం : యస్. ప్రణీత (జ.ప.ఉ.పా.చిన్నకోడూర్)
10. ఫోన్‌తో జాగ్రత్త : జి. ఆనంది (జ.ప.ఉ.పా.ఇందిరానగర్)
11. వేపచెట్టు : జి. మధుప్రియ (జ.ప.ఉ.పా. ముబారస్‌పూర్)
12. ప్లాస్టిక్ నిషేధం : యం. హారిక (జ.ప.ఉ.పా. లక్ష్మీదేవిపల్లి)
13. జీవనోపాధి : యం. గణేష్ (జ.ప.ఉ.పా. జక్కాపూర్)
14. కష్టానికి తగిన ఫలితం : పి. సంజన (జ.ప.ఉ.పా.లక్ష్మీదేవిపల్లి)

బహుమతి ప్రదాత : శ్రీ ఆచార్య మర్పడగ చెన్నకృష్ణారెడ్డి గారు
ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు

అధ్యక్షులు : మొసర్ల మాధవరెడ్డి, సుగుణ సాహితి సమితి, సిద్ధిపేట.
కన్వీనర్ : భైతి దుర్గయ్య, సుగుణ సాహితి సమితి, సిద్ధిపేట.9959007914

వాతావరణ మార్పులకు కారణం అగ్ర దేశాలు కాదా..!

గతంలో 'యూయన్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఫర్ క్లైమేట్ ఛేంజ్' సమావేశంలో ప్రపంచ దేశాలు వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తాము తీసుకోబోతున్న పలు చర్యలను రాతపూర్వకంగా స్పష్టం చేశాయి. నేడు వాతావరణ ప్రతికూల మార్పుల ఫలితంగా ప్రపంచ దేశాలు భూతాపం, వడగాలులు, అకాల వర్షాలు, విపత్తులు, తుఫానులు, సునామీలు, కరువుకాటకాలు లాంటి విధ్వంసాలను అనుభవిస్తూనే ఉండడం చూస్తున్నాం, వింటున్నాం. వాతావరణ మార్పులకు చెక్ పెట్టడానికి ప్రపంచ దేశాలన్నీ తాము వాగ్దానం చేసిన విధంగా చర్యలను వేగిరపరచడం తక్షణావసరంగా తోస్తున్నది. దీనికి ఆయా దేశాలు స్వచ్ఛందంగా చొరవ చూపాల్సిన అవసరం ఉన్నది.

ఐరాస తీసుకున్న తాజా తీర్మానం:

దేశాలు చేసిన వాగ్దానాలను పాటించని యెడల ఆయా దేశాలపై ఏ చర్యలను తీసుకోవాలనే సలహా ఇవ్వాలంటూ 29 మార్చి 2023న జరిగిన ఐరాస సర్వసభ్య సమావేశంలో తీర్మానం తీసుకుంటూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్) కోరడం సముచితంగా ఉన్నది. వాతావరణ మార్పులను తగ్గించడానికి అంతర్జాతీయ చట్టాలు, బాధ్యతల ఏ విధంగా ఉండాలనే విషయాన్ని చర్చించాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించారు. వాతావరణ మార్పులకు కారణమైన దేశాల మూలంగా పలు చిన్న దేశాలు సర్వస్వం కోల్పోవలసి రావడం విచారకరమే కాదు ఖండనీయం కూడా. 2015లో చేసిన పారిస్ ఒప్పందం చేసిన నాటి నుంచి నేటి వరకు అనేక ఐరాస వేదికలు వాతావరణ మార్పుల పట్ల విశ్వ దేశాలను హెచ్చరించడం, ముఖ్యంగా ప్రతికూల మార్పులకు కారణమవుతున్న అభివృద్ధి చెందిన దేశాలను ఒప్పించి రాబోయే తరం సుఖమయ జీవనానికి ధరణిని కాపాడవలసిన ఆవశ్యకతను గమనిస్తూ, దానికి అనుగుణంగా పరిస్థితులను నెలకొల్పేలా చర్యలు ప్రారంభం కావాలి.

వాతావరణ మార్పులపై ఇండియా అభిప్రాయం:

వాతావరణ మార్పులను కట్టడి చేయడంలో కంకణబద్ధత కలిగిన ఇండియా 2070 నాటికి జీరో కార్బన్ ఉద్గార స్థితికి చేరడమే కాకుండా 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక శక్తి వనరులను వినియోగించే స్థాయికి చేరతామని స్పష్టం చేసిన విషయం మనకు విధితమే. భూతాపాన్ని తగ్గించడంలో అభివృద్ధి చెందిన దేశాలు భాధ్యత తీసుకొని నాయకత్వం వహించాలని భారతం తలుస్తున్నది. 'తాగినోడే తాళ్ళ పన్ను కట్టాలనే' చందంగా వాతావరణ ప్రతికూల మార్పులకు కారణమైన దేశాలే తిరిగి సరి చేయవలసి ఉంటుందని అందరూ సమ్మతిస్తున్నాం. తాజాగా ఐరాస తీసుకున్న తీర్మానంపై యూయస్, చైనా లాంటి అగ్ర దేశాల స్పందనను ఇండియా గమనిస్తూ వేచిచూసే ధోరణిని అవలంభిస్తున్నది. ప్రపంచ దేశాలు దౌత్య చర్చలు, న్యాయ వ్యవస్థ ప్రక్రియల ద్వారా సమర్థవంతంగా వాతావరణ మార్పుల కట్టడికి నడుం బిగించాలని యూయస్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. వాతావరణ మార్పుల కట్టడికి అగ్ర దేశాలు ముందు నడుబిగించాలని, వారి ఉద్యమానికి ఇతర చిన్న, పెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలు తోడవుతాయని ఇండియా లాంటి దేశాలు అభిప్రాయ పడుతున్నది.

భూతాప కట్టడికి చర్యలు తక్షణావసరం:

వాతావరణ ప్రతికూల మార్పులను ప్రతిఘటిస్తూ భూతాపాన్ని 1.5 - 2 డిగ్రీ సెల్సియస్ తగించడం తక్షణ అవసరమని అన్ని దేశాలు అంగీకరిస్తున్నాయి. ప్రస్తుతం వాతావరణ ప్రతికూల మార్పుల ఫలితంగా పారిశ్రామిక విప్లవ కాలంతో పోల్చితే నేడు భూతాపం 1.1 డిగ్రీలు పెరిగిందని గమనించారు. హరిత గృహ వాయువు(గ్రీన్ హౌజ్ గ్యాసెస్)ల ఉద్గారాలను 2030 నాటికి సగం తగ్గించడానికి శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ, తరగని శక్తి వనరులను వినియోగంలోకి తేవలసి ఉంటుందని అందరు నమ్ముతున్నారు. "వాతావరణ అత్యవసర స్థితి (క్లైమేట్ ఎమర్జెన్సీ)" వచ్చిందని, ఇప్పుడు తగిన చర్యలను ప్రపంచ దేశాలు తీసుకోని ఎడల భూమి నివాసయోగ్యతను కోల్పోయి స్మశానంగా మారుతుందంటూ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ప్రతికూల మార్పులకు కారణమైన అభివృద్ధి నిరర్థకమైనదే అని, సుస్థిరాభివృద్ధి దిశగా మానవాళి పటిష్ట అడుగులను తక్షణమే వేయాల్సిన అగత్యం ఏర్పడిందని మరిచి పోరాదు.

సిఓపి(కోప్)-28 సూచనలు పాటించలేమా..!

వాతావరణ మార్పులకు పలు దేశాలు తీసుకోవలసిన చర్యలను నిర్దేషించడం, సమీక్షించడం, అవసరమైతే హెచ్చరించడానికి కూడా ఓ పటిష్ట వ్యవస్థ కావాలని, అంతర్జాతీయ న్యాయస్థాన తీర్పు చట్టబద్ధత కలిగినది కాదని, అతిక్రమించిన దేశాలను దారిని పెట్టలేదని గమనిస్తూ అన్ని దేశాలు స్వచ్ఛందంగా తమ భాధ్యతలను విస్మరించక, సకాలంలో సానుకూల చర్యలకు పూనుకోవాలి. సిఓపి-28 (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్-28) సూచించినట్లు మార్పుల కట్టడికి నిధుల కల్పన, వాతావరణ న్యాయం (క్లైమేట్ జస్టిస్), నైతిక ప్రతిస్పందన అవసరమని పలు మార్లు కోరడం మనకు తెలుసు.

'చేతులు కాలక ముందే ఆకులు పట్టుకోకపోతే' జీవకోటి మనుగడ ప్రమాదంలోకి నెట్టబడుతుంది. అభివృద్ధి పేరుతో వాతావరణాన్ని విధ్వం చేయరాదు. 'మనం కూర్చున్నా కోమ్మను (భూమాతను) మనమే నరుక్కోరాదు'. 'మనం తీసుకున్న గోతిలో మనమే పడతామని' తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైంది. 'చెప్పింది వినకపోతే చెడంగ చూడాల్సిందే' అనే ఇంగిత జ్ఞానం అగ్ర దేశాలకు అవగతం కావాలి. వాతావరణ సానుకూల మార్పుల దిశగా ప్రపంచ దేశాలు అడుగులు వేయాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మాదిగలకు ఎంపీ సీట్లు ఇవ్వాలి... చలో ఏఐసీసీ కార్యాలయం

కరీంనగర్, మార్చి 28: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి, వరంగల్ స్థానాలను మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాదిగ దండోరా, మాదిగ జేఏసీల ఆధ్వర్యంలో ఢిల్లీలో చలో ఏఐసీసీ కార్యాలయం పేరిట నిరసన నిర్వహించారు. మాదిగ దండోరా జేఏసీ నాయకులు ప్లకార్డులు చేతబూని ఎంపీ టికెట్లు కేటాయించాలని నినాదాలు చేశారు.అనంతరం మాట్లాడుతూ.. మాదిగలను ఓట్ల కోసం వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీట్లు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. వెంటనే పెద్ద పెల్లి పార్లమెంట్ టికెట్ ను మాదిగలకు కేటాయించాలన్నారు. గజ్జలకాంతం, పిడమర్తి రవి లకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ - బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 28: అవినీతి పరులను జైల్లో వేస్తామని మాటలకే పరిమితం అయ్యాడు తప్ప చర్యలు లేవని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి లీక్ వీరుడు కాదని, .. గ్రీక్ వీరుడు అని నిరూపించుకోవాలని అనుకుంటే ఫోన్ టాపింగ్ వ్యవహారం నీ సీబీఐ విచారణ జరపాలన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పాత్ర దారులతో పాటు సూత్ర దారులను కూడా బయట పెట్టాలన్నారు.

లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అయ్యారని అంటూ ఫోన్ టాపింగ్ లో ఆ కుటుంబం పాత్ర ఉందని ఆరోపించారు లక్ష్మణ్. కాళేశ్వరంలో కూడా ఆ కుటుంబం పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయని వారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి అవినీతి పరులను జైల్లో వేస్తామని మాటలకే పరిమితం అయ్యారు తప్ప చర్యలు లేవన్నారు. ధరణి పై చర్యలు లేవని, ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తును కూడా పరిస్కరించలేదన్నారు.

మియాపూర్ భూములు, డ్రగ్స్ కేసులు పత్తా లేవన్నారు. తాజాగా పోన్ టాపింగ్ వ్యవహారం ..ప్రముఖుల పోన్ టాపింగ్ జరిగాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఒకరిద్దరు జరిగితే జరగొచ్చు అని కేటీఆర్ అంటున్నారని తెలిపారు. పోలీస్ అధికారులు మాత్రం ప్రభుత్వం చెపితేనే చేశామని అంటున్నారన్నారు. ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీలా ఉంది కాంగ్రెస్ , బీఆర్ఎస్ ల పరిస్థితి అంటూ మండిపడ్డారు. నియంతృత్వ పాలన చేసేవారు తమ నీడను కూడా తాము నమ్మరన్నారు. అందులో భాగమే పోన్ టాపింగ్ అన్నారు. ఫోన్ టాపింగ్ తో కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. పోన్ టాపింగ్ సామాన్యమైన దికాదన్నారు. కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా చేయకూడదన్నారు.

ప్రజాపాలన అందించడంలో రేవంత్ విఫలం - బిఆర్ఎస్

కరీంనగర్, మార్చి 28: దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలను మాత్రం మరచిపోయిందని బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. గురువారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్ని కేసులు పెడుతుందన్నారు. వివేక్ కుటుంబం పెద్దపల్లి లో సామ్రాజ్య వాద విస్తరణకు కుట్ర చేస్తుందన్నారు. వివేక్ కుటుంబ వ్యాపారాలు, పదవులు, ఆస్తులు కాపాడుకోవడానికే పెద్దపల్లిని వాడుకుంటున్నారన్నారు. వేల కోట్ల ఆస్తులు ఉన్న వివేక్ దమ్ముంటే జనరల్ స్థానంలో పోటీ చెయ్యాలని, పెద్దపల్లి ప్రాంత దళిత సామాజిక వర్గాలను అణగ దొక్కుతున్న వివేక్ కుటంబాని దళిత సమాజం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

పుట్టకో పార్టీ మార్చే వివేక్ కుటుంబానికి తగిన శాస్తి జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలో ఈడి దాడులు సరికాదని, ప్రతిపక్షాలను ప్రతిపక్షాలను అరగదొక్కేందుకు సిబిఐ, ఈడీలను కేంద్రం వాడుకుంటున్నదన్నారు. ప్రజలు బిజెపి, కాంగ్రెస్ లను బొంద పెట్టాలన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ అంతా భూటకం అని నొటిఫికేషన్ల ద్వారా అర్హులైన అభ్యర్థులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సాగును అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ చేతకానితనం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అతి తక్కువ కాలంలో విఫలమైన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారన్నారు. రైతు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లిలో 36 గంటల నిరసన దీక్ష నిర్వహిస్తామన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బారాసాను గెలిపించాలని కోరారు బారాసాను గెలిపించాలన్నారు.

బెల్జియమ్ ప్రధాన మంత్రి శ్రీ అలెగ్జాండర్ డీ క్రూతో మాట్లాడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మార్చి 28:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ బెల్జియమ్ యొక్క ప్రధాని శ్రీ అలెగ్జాండర్ డీ క్రూ తో టెలిఫోన్ లో ఈ రోజు న మాట్లాడారు.

బ్రసెల్స్ లో ఇటీవల జరిగిన ఒకటో పరమాణు సంబంధి శక్తి శిఖర సమ్మేళనాని కి అతిథేయి గా వ్యవహరించి ఆ కార్యక్రమాన్ని సఫలం చేసినందుకు ప్రధాని శ్రీ డీ క్రూ కు అభినందనల ను ప్రధాన మంత్రి తెలియ జేశారు.

భారతదేశాని కి మరియు బెల్జియమ్ కు మధ్య నెలకొన్న ఉత్కృష్ట సంబంధాల ను ఇద్దరు నేత లు సమీక్షించారు. వ్యాపారం, పెట్టుబడి, స్వచ్ఛమైన సాంకేతికత లు, సెమికండక్టర్స్, ఔషధ నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్, ఐటి, రక్షణ, నౌకాశ్రయాలు, ఇంకా ఇతర పలు రంగాల లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సుదృఢం చేసుకొనేందుకు ఏ యే మార్గాలను అనుసరించాలో వారు చర్చించారు.

కౌన్సిల్ ఆఫ్ ద యూరోపియన్ యూనియన్ కు అధ్యక్ష బాధ్యతల ను ప్రస్తుతం బెల్జియమ్ వహిస్తున్న కాలం లో ఇండియా-ఇయు స్ట్రటీజిక్ పార్ట్నర్‌శిప్ ను మరింత గా పెంపొందింప చేసుకోవడం కోసం ఇద్దరు నేత లు వారి యొక్క వచనబద్ధత ను ధ్రువపరచారు.

వారు ప్రాంతీయ ఘటన క్రమాల పైన మరియు ప్రపంచ ఘటన క్రమాల పైన అభిప్రాయాల ను ఒకరికి మరొకరు తెలియ జేసుకొన్నారు. పశ్చిమ ఆసియా ప్రాంతం లోను మరియు రశ్యా-యూక్రేన్ సంఘర్షణ లోను శాంతి మరియు సురక్ష పునరుద్ధరణ వీలైనంత త్వరిత గతి న జరిగేటందుకు గాను సహకారాన్ని మరియు సమర్థన ను వృద్ధి చెందింప చేసే విషక్ష్ లో వారు తమ సమ్మతి ని తెలియ జేశారు.

నేత లు ఇరువురు సంప్రదింపుల ను కొనసాగిస్తూ ఉండేందుకు అంగీకారాన్ని వ్యక్తం చేశారు.

కారు బోల్తా.. ముగ్గురు మహిళలు మృతి

-పెళ్లి ఇంట విషాదం.
-గుర్రం వారి పాలెంలో విషాద చాయలు.
-హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం
-ముగ్గురు మహిళలు మృతి.మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు.
-డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం. ఒంగోలు డిఎస్పీ కిషోర్.

అమరావతి, మార్చి 28: హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం పెళ్లింట విషాదం మిగిల్చింది. గుర్రం వారి పాలెం లో విషాదఛాయలు అలుముకున్నాయి. హైవేపై ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు ఘటనా స్థలంలోనే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలయ్యాయి ఈ ఘటన జాతీయ రహదారిపై తూర్పు నాయుడుపాలెం చోటు చేసుకుంది. మండలంలోని తూర్పు నాయుడుపాలెం సమీపంలో బుధవారం డ్రైవర్ నిర్లక్ష్యంతో జాతీయ రహదారిపై కారు బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు మహిళలు మృతి చందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

తప్పులు ఉంటే చెప్పండి.. సరిదిద్దుకుంటాం - జగన్

-చంద్రబాబుకు వెన్నుపోటు కొత్త కాదు
-ఆయనను నమ్మితే మోసం తప్పదు
--మనం నట్టేట మునుగుతాం
130 సార్లు బటన్ నొక్కా
-మీరు రెండు బటన్ లు నొక్కండి
-మీరే స్టార్ క్యాంపైనర్లు
-ప్రజలతో ముఖాముఖీలో సీఎం జగన్

అమరావతి, మార్చి 28:తప్పులుంటే చెప్పండి.. సరిదిద్దుకుంటాం, వెన్నుపోటు చంద్రబాబును మాత్రం నమ్మవద్దు, సొంత మామను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను వెన్నుపోటు పొడవడం కొత్తేమి కాదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మేమంతా సిద్ధం పేరిట ఆళ్లగడ్డలో బస్సు యాత్రలో ఆయన మాట్లాడుతూ, మరోసారి ప్రజలను వెన్నుపోటు పొడిచేందుకు కల్లబొల్లి పాటలతో చంద్రబాబు ముందుకు వస్తున్నారని ఆయనను నమ్మవద్దన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. వ్యవస్థల్లో లంచాలు, వివక్షకు తావు లేకుండా ప్రజల అజెండానే జెండాగా వైఎస్సార్‌సీపీ ముందుకెళుతోందన్నారు. ఈ జెండా మరో జెండాతో జత కట్టలేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మాకు మద్దతుగా సిద్ధం అని ఈ జెండా తలెత్తుక తిరుగుతోందన్నారు. ప్రజల అజెండాగా రెపరెపలాడుతుందన్నారు.

పేదల కోసం 130 సార్లు బటన్ నొక్కాను

పేద ప్రజల అభివృద్ధి కోసం 130 సార్లు బటన్ నొక్కాను. మే 13వ తేదిన ఫ్యాన్ గుర్తుపై రెండు మార్లు బటన్ నొక్కండి చాలు అన్నారు. మరో వంద మందికి ప్రభుత్వం చేసిన మంచిని వివరించి ఓటు వేసేలా చైతన్యం తీసుకురావాలనీ పిలుపునిచ్చారు. రాబోయే 48 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో అబద్ధాలు చెప్పేవాళ్లు, మోసం చేసేవాళ్లు మనకు ప్రత్యర్థులు. పేదల వ్యతిరేకులని ఓడించేందుకు మీరంతా సిద్ధమా.. అని జగన్ పిలుపునివ్వగా..సిద్ధం అని జనం నినాదాలు ఆ ప్రాంతంలో దద్దరిల్లాయి.అబద్ధాలు, మోసాలు, కుట్రల కూటమిపై గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. ప్రజలకు మంచి చేయని చంద్రబాబు బృందాన్ని నమ్మితే నట్టేట ముంచడం ఖాయమన్నారు.

మీరే స్టార్ క్యాంపెయినర్లు

ప్రభుత్వ ప్రయోజనాలు అందుకున్న ప్రతి కుటుంబం స్టార్ క్యాంపెయినర్‌గా బయటికి రావాలి. వారంతా మరో వంద మందికి చెప్పి మీ బిడ్డకు తోడుగా నిలవాలి. 2024 ఎన్నికల్లో 'మన కోసం మనం ప్రతి ఒక్కరూ రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలి. అలా నొక్కితేనే చంద్రముఖి బెడద ఉండదన్నారు. పొరపాటు జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. చంద్రబాబుకు ఓటు వేయడమంటే మన పథకాలు మనమే రద్దు చేసుకోవడమే అన్నారు. ఆయన్ను నమ్మడం అంటే మోసం, అబద్ధం, వెన్నుపోటుకు గురికాక తప్పదని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు : ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి

గత ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందివ్వకపోగా దాదాపు 650 హామీలను ఇచ్చి ఒక్కదాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టారని ఎమ్మెల్యే గంగుల బ్రిజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పుడు కూడా మేము ఒకటే చెబుతున్నాం మాకు అధికారం ఇస్తే మీ గ్రామాలను మారుస్తాం, మీ పిల్లలకు మంచి బడులు కట్టిస్తాం, మంచి చదువులు చెప్పిస్తాం, మంచి వైద్యం అందుబాటులోకి తీసుకొస్తాం, మహిళలకు చేయూత అందిస్తామని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తామని చెబుతుంటే.జ ఇవాళ ప్రతిపక్షాలు ఏం మాట్లాడుతున్నాయో గమనించండి అని ఎమ్మెల్యే గంగుల జిజేంద్ర రెడ్డి అన్నారు. ఒకడు అధికారంలోకి వస్తే మా దగ్గర ఎర్రబుక్కు ఉంది, అందులో పేర్లు ఉన్నాయని అంటాడు. అంటే మీరు వేసే ఓటు మీకు మంచి జరగడానికి వేయాలా.. వాళ్ల పగలు, ప్రతీకారాలు తీర్చుకోవడానికి వేయాలా? అని మీరందరూ ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. సీఎం జగన్ ప్రజలతో నేరుగా మాట్లాడటం ఈరోజే ప్రారంభిస్తున్నది కాదు. నేను విన్నాను.. నేను ఉన్నాను అంటూ జనం కోసం నిలబడినటువంటి ఒకే ఒక ముఖ్యమంత్రి మన జగనన్న. ఓదార్పులో, పాదయాత్రలో మన నుంచి విన్నారు దాని ఫలితం ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో, ఎలా ఉండాలో ఈ ఐదేళ్లలో చేసి చూపారు. ఇప్పుడు మళ్లీ వినడానికి వచ్చారన్నారు.

అంబులెన్స్‌కు దారి ఇచ్చిన సీఎం

అంతకుముందు ఆళ్లగడ్డబత్తులూరు సమీపంలో మేమంతా సిద్ధం యాత్ర లో భాగంగా సీఎం జగన్ కోసం బత్తులూరు ప్రజల ఎదురు చూపులు చూస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న అంబులెన్స్ ను చూసి ముఖ్యమంత్రి బస్సు కాన్వాయ్ అంబులెన్స్ కు సైడ్ ఇచ్చి.. తమ మానవత్వాన్ని చాటుకోవడం విశేషం. అనంతరం గోవిందపల్లి మీదుగా ప్రయాణించి చాబోలు శివారులో భోజన విరామం తీసుకున్నారు

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

మెదక్, మార్చి 28: కరెంట్ షాక్ తో యువ రైతు మృతి చెందిన సంఘటననిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బక్కోళ్ల మల్లయ్య (44) వ్యవసాయ పొలం వద్ద రాత్రి వీచిన ఈదురు గాలులకు 11 కెవి విద్యుత్ వైర్ తెగి అతని వ్యవసాయ పొలం వద్ద ఉన్నటువంటి సోలార్ కేబుల్ పై 11 కెవి వైర్ పడి ఉండడంతో వైరును గమనించకపోవడంతో వైరు తగిలి కరెంటు షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు.

మృతునికి భార్య ఎల్లవ్వ ఒక కూతురు కుమారుడు ఉన్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే మల్లయ్య మరణంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.



ఓపిక ఉంటే జనాభాను పెంచండి- చంద్రబాబు

అమరావతి, మార్చి 28: ఓపిక ఉంటే జనాభాను పెంచండి.. పిల్లలు దేశ సంపద.. వారి అవసరం చాలా ఉందని, ఆడపిల్లలు పుడితే వారికి మరింత ప్రాధాన్యత ఇస్తామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాగలం సభలో భాగంగా రాప్తాడులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో ఎంతమంది ఆడపిల్లలు ఉంటే అన్ని 15వేల రూపాయలు ఇస్తుందని వెల్లడించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. కరెంటు చార్జీలు అమాంతం పెంచేసి సామాన్యుల నెత్తిన భారం వేశారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, డీఎస్సీ కల్పిస్తామని మోసం చేశారని అన్నారు. తమకు ఓటు వేస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి దాని మాట మరిచిపోయారన్నారు. పోలవరాన్ని గోదావరిలో ముంచిన ఘనుడిగా అభివర్ణించారు.

జి బ్రాండ్ మద్యాన్ని తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని తాడేపల్లిగూడెం ప్యాలెస్ కు మళ్ళించారని తెలిపారు. రాయలసీమలో అత్యధిక సీట్లు సంపాదించిన జగన్మోహన్ రెడ్డి సీమ ప్రజలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. హంద్రీనీవా సుజల స్రవంతితో పాటు ఇతర ప్రాజెక్టులు ముందుకు సాగలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకోవడమే కాకుండా, సబ్సిడీపై డ్రిప్ పరికరాలు పూర్తిస్థాయిలో అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చి మహిళలను ఆర్థికంగా ఎదగడంలో కృషి చేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు 3000 రూపాయల జీవన భృతి కల్పిస్తామని తెలిపారు. మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెడతానని పేర్కొన్నారు. ఇంటింటికి మంచినీళ్లు పథకం ప్రవేశపెడతామన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం సంపదను సృష్టించిందని తెలిపారు. కియా పరిశ్రమ మొదలుకొని అనేక పరిశ్రమలను తీసుకొచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఇసుక దోపిడి కొనసాగడంతో 40 లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎటువంటి తప్పు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

మందుటెండలో సభ..

జిల్లాలో వేసవి ఎండలు మండిపోతున్నాయి. 40 డిగ్రీల ఒక పైగా ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ మందుటెండలో చంద్రబాబు నాయుడు ఏకధాటిగా గంటకు పైగా ప్రసంగం కొనసాగించారు. సభకు వచ్చిన జనం సైతం రోడ్డు మీద నిలబడి ఓపికగా విన్నారు.

రాప్తాడు అభివృద్ధికి పెద్దపీట వేయండి.. పరిటాల సునీత..

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయాలని, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని, జాకీ పరిశ్రమ స్థానంలో కొత్త ఐటి పరిశ్రమను తీసుకురావాలని మాజీ మంత్రి పరిటాల సునీత చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో శాసనసభ్యుడు వ్యవహరిస్తున్న తీరు గురించి బాబుకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని లెక్కలు తేలుస్తామని బాబు హామీ ఇచ్చారు. సభలో పరిటాల శ్రీరామ్ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి జనసేన నాయకుడు పవన్ మాట్లాడారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, మార్చి 28:(నేటినిజం ప్రతినిధి):వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.గురువారం జిల్లా కాలెక్టరేట్ సమావేశ మందిరం లోజిల్లాలోని లో అందించే త్రాగు నీటి సరఫరా పై గూగుల్ మీట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. అన్ని గ్రామాలలో వెంటనే బోర్ల మరమ్మ త్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. త్రాగు నీటిని వృధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలతో అవగాహన కల్పించాలని అన్నారు. కార్యాచరణ ప్రణాళిక పై వారం లోగా నివేదికలు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని మండలాలు, హబిటేషన్స్ లో ఎక్కడైతే త్రాగు నీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని అన్నారు.త్రాగు నీటి పైప్ లైన్ లేని ప్రదేశాలలో ట్యానీకర్ సహాయంతో నీటి సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎంపిడిఓలు ముందే గ్రామాల వారిగా సమీక్షించుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.

టెట్ రాయాలంటే ముందస్తు అనుమతి అసవరం లేదు: విద్యాశాఖ

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్లు టెట్ రాయాలంటే ముందస్తు అనుమతి పొందాల్సిన అసవరం లేదని విద్యాశాఖ స్పష్టంచేసింది. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ క్లారిటీ ఇచ్చారు. టెట్ రాయాలనుకునే ఉపాధ్యాయులు ముందస్తుగా విద్యాశాఖ అనుమతి తీసుకోవాలని నిన్నటి నుంచి వార్తలు వినిపించాయి. ఈ వార్త ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో ఆయోమయానికి దారితీసింది. ఇది నిజంగా విద్యాశాఖ ఆదేశమా.. లేదంటే ఒట్టి పుకారేనా అనేది వాళ్లు తేల్చుకోలేక పోయారు. ఈ క్రమంలో విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది.టీచర్లకు పదోన్నతులు కల్పించేందుకు టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. దాంతో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు, స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్ఎంగా పదోన్నతి పొందాలంటే టెట్‌లో క్వాలిఫై కావడం తప్పనిసరి అయ్యింది. కాబట్టి ఉపాధ్యాయ ఉద్యోగార్థులతో పాటు ప్రభుత్వ టీచర్లు సైతం పదోన్నతుల కోసం టెట్ రాయాల్సిన అవసరం ఏర్పడింది.

బుదవారం నుంచి ప్రారంభమైన దరఖాస్తులు

కాగా, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఇవాళ్లి నుంచి ప్రారంభమైంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు ఆన్‌లైన్‌లో జరుగుతాయి. సందేహాల నివృత్తికి అభ్యర్థులు 70757 01768, 70757 01784 నంబర్లను సంప్రదించవచ్చు.

ఆ నౌక ఎందుకు బ్రిడ్జ్‌ను ఢీకొట్టింది?



బాల్టిమోర్ మార్చ్ 28 : అమెరికాలోని బాల్టిమోర్ పోర్టు నుంచి బయలుదేరిన దాలీ సరుకు రవాణా నౌక.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్‌ను ఢీకొన్న విషయం తెలిసిందే. అయితే ఆ ప్రమాదం జరగడానికి గత కారణాలను అధికారులు అన్వేషిస్తున్నారు. బాల్టిమోర్ నుంచి శ్రీలంకకు 27 రోజుల్లో వెళ్లేందుకు ఆ నౌక రాత్రి 12.30 నిమిషాలకు పోర్టు నుంచి బయలుదేరింది. బయలుదేరిన కొన్ని క్షణాలకే ఆ నౌకలో పవర్ పోయింది. దీంతో సడెన్‌గా ఆ నౌక స్టీరింగ్ కంట్రోల్ తప్పింది. ఆ తర్వాత నౌకలో ఉన్న లైట్లు కూడా పోవడంతో పూర్తి అంధకారం ఏర్పడింది. నౌకలో ఉన్న ఎలక్ట్రానిక్స్ ఏవీ పనిచేయలేదు. ఇంజిన్ పవర్ శూన్యంగా మారింది. లంగర్‌కు లేకపోవడంతో.. ఆ నీటిలో అది ముందుకు కదులుతూ వెళ్లింది. పవర్ లేకపోవడం వల్ల దాన్ని ఆపడం కూడా అసాధ్యమైంది.సమస్యను పరిష్కరించేందుకు నౌకలో ఉన్న సిబ్బంది రకరకాల ప్రయత్నాలు చేశారు. పలుమార్లు అలారమ్ మోగించారు. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మళ్లీ నౌకను పోర్టుకు తీసుకువెళ్లేందుకు చాలా ప్రయత్నాలు చేశారు. నౌకలో ఉన్న ఎమర్జెన్సీ జనరేటర్‌ను స్టార్ట్ చేశారు. కానీ షిప్‌లో ఉన్న ఇంజిన్లు మళ్లీ స్టార్ట్ కాలేదు. ఆ సమయంలో నౌక పైలెట్లకు ఎటువంటి ఆలోచన తోచలేదు. ఆ తర్వాత మేడే కాల్ చేశారు. ప్రమాదం పొంచి ఉందని వార్నింగ్ ఇచ్చారు. బ్రిడ్జ్‌ను నౌక ఢీకొనే అవకాశం ఉందని హెచ్చరికలు చేశారు. స్టీరింగ్ తప్పిన షిప్ .. బ్రిడ్జ్ దిశగా దూసుకువస్తున్నట్లు ఓ ట్రాన్స్‌పోర్ట్ అధికారి ప్రకటించారు.బ్రిడ్జ్‌పై ట్రాఫిక్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. వార్నింగ్ ఇవ్వడం వల్ల బ్రిడ్జ్‌పై చాలా వరకు వెహికల్ ట్రాఫిక్‌ను నియంత్రించారు. రెండు నిమిషాల వ్యవధిలోనే ట్రాఫిక్‌ను ఆపరేశారు. సుమారు 289 మీటర్ల పొడువున్న నౌక.. దాదాపు 2.4 కిలోమీటర్ల పొడుగు ఉన్న బ్రిడ్జ్ కాంక్రీట్‌ను ఢీకొన్నది. బలంగా నౌక ఢీకొనడంతో.. ఆ బ్రిడ్జ్ వెంటనే కూలిపోయింది. ఒక్కొక్క ముక్క విరిగిపడింది. పటాప్స్కో నదిపై ఉన్న వంతెన ఒక్కసారి కూలిపడింది. ఆ బ్రిడ్జ్‌పై పనిచేస్తున్న రిపేర్ సిబ్బందిలో ఆరుగురు అదృశ్యమయ్యారు.సుమారు 47 ఏళ్ల క్రితం బాల్టిమోర్ బ్రిడ్జ్‌ను ఓపెన్ చేశారు. సుమారు 30 వేల మంది స్థానికులు ప్రతి రోజు తమ పనుల నిమిత్తం ఆ బ్రిడ్జ్ దాటుతారు. కూలిన బ్రిడ్జ్ వద్దే మూడు వేల కంటేనర్లతో ఉన్న నౌక అక్కడే నిలిచిపోయింది. మేరీల్యాండ్ పోర్టు నుంచి గత ఏడాది దాదాపు ఏడున్నర లక్షల వాహనాలు వెళ్లాయి. ఆ పోర్టుపై సుమారు 15 వేల మంది ఉద్యోగులు ఆధారపడి ఉన్నారని అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. నౌకలో సిబ్బంది ట్రాన్స్‌పోర్టు అధికారుల్ని హెచ్చరించడం వల్ల భారీ విపత్తు తప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

భూమిని తాకిన బలమైన సౌర తుఫాన్..

- భూ అయస్కాంత క్షేత్రంలో అవరోధాలు..!

న్యూ ఢిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అత్యంత శక్తిమంతమైన సౌర తుఫాన్ తాజాగా భూమిని తాకింది. గడిచిన ఆరేళ్లలో ఇంత బలమైన సౌర తుఫాన్ భూమిని తాకడం ఇదే తొలిసారి. ఈ తుఫాన్ ఫలితంగా భూ అయస్కాంత క్షేత్రంలో తీవ్ర అవరోధాలు తలెత్తాయని అమెరికా వాతావరణ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ఈ సౌర తుఫాన్ చుట్టూ ఉన్న పరిస్థితులు బలహీనపడుతున్నాయని, తుఫాన్ మాత్రం ఒక మోస్తరు స్థాయిలో కొనసాగుతోందని వెల్లడించింది.ఈ సౌర జ్వాల వల్ల భూమిపై కొన్నిచోట్ల హై ఫ్రీక్వెన్సీ రేడియో కమ్యూనికేషన్లకు విఘాతం కలుగొచ్చని అమెరికా వాతావరణ సంస్థ అధికారులు చెప్పారు. సుదూరంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్లతో సంబంధాలను సాగించడానికి విమానాలు ఈ తరంగాలనే ఉపయోగిస్తుంటాయి. అయితే లోహ విహంగాల్లో చాలావరకు ఉపగ్రహ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తుంటారు.ఈ సౌర తుఫాన్ వల్ల శాటిలైట్ సేవల సంస్థలు తమ ఉపగ్రహాల గమనాన్ని నిశితంగా పరిశీలించడం కష్టమయ్యే ప్రమాదం ఉంది. పవర్ గ్రిడ్లకు ఇబ్బందులు కలుగవచ్చు. ధ్రువ ప్రాంతాల్లో వర్ణరంజితమైన ఆరోరాలు కూడా ఏర్పడతాయని పరిశోధకులు చెబుతున్నారు. 11 ఏళ్లకు ఒకసారి సూర్యుడి అయస్కాంత తీరుతెన్నులు మారిపోతుంటాయి. ఈ కాలచక్రానికి అనుగుణంగా సౌర చర్యలు కూడా మార్పులకు లోనవుతుంటాయి. ప్రస్తుతం సౌర చర్యలు గరిష్ఠ స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ దశను 'సోలార్ మ్యాగ్జిమం'గా పేర్కొంటారు. ఈ కాలంలో భూ అయస్కాంత తుఫాన్‌లు ఉత్పన్నమవుతుంటాయి.

కేరళ సీఎం కూతురు వీణపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీల్యాండరింగ్ కేసు

తిరువనంతపురం మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్బి);: కేరళ సీఎం పినరయి విజయన్ కూతురు వీణపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీల్యాండరింగ్ కేసు ను నమోదు చేసింది. వీణాకు చెందిన ఐటీ కంపెనీ మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా చెల్లింపులు చేసినట్లు వీణాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే.

సీఎం విజయన్ కూతురు వీనకు ఎక్సాలాజిక్ అనే కంపెనీ ఉన్నది. దాంతో పాటు కొచ్చిలోని సీఎంఆర్ఎల్ మైనింగ్ కంపెనీ, కేఎన్ఐడీసీ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆదాయపన్ను వాళ్ళ ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా ఈడీ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పిఆర్ఓగా సరిత

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ఇన్చార్జిగా నంది కొండలరావు, పిఆర్ఓగా ం. సరిత ను అపాయింట్ చేస్తూ ఐపిసి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ లక్ష్మీ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సంద ర్భంగా ఉదయలక్ష్మి మాట్లాడు తూ ఐపిసి పంచ సూత్రాలైన మాతృ ప్రేమ తో పరిపాలన, ప్రజలందరికీ విద్య వైద్యం ఉచితం, భారతదేశ మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం, మత సామ్యరసాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం, మాన వసేవే మాధవసేవ - స్థానిక సమస్యలు పరిష్కామే లక్ష్యంగా ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో జీవించడమే ధ్యేయంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎలక్షన్స్ లో యువతకు మహిళలకు అధిక ప్రాధాన్య మిస్తున్నట్లుగా తెలిపారు.

హైదం ాబాద్‌లో బషీర్బాగ్ లోనే లిబర్టీ ప్లాజా లో ఐపిసి పార్టీ క్యాంప్ ఆఫీస్ నందు ఇంచార్జ్ మరియు పిఆర్ఓలు ఐపిసి సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు అందుబాటులో ఉంటారని తెలి పారు. ఐపీసీ నాయకులు కార్య కర్తలు ప్రజలు వారి సేవలు ఉపయో గించు కోవాలని తెలిపారు. వారు బాధ్యతలు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఐపీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ కె.బి శ్రీధర్ గారు, నేషనల్ కోఆర్డినేటర్ రాజు, ఓబిసి విభాగం జాతీయ కార్య దర్శి కట్ట రమేష్ , గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగ అధ్యక్షులు నవీన్ , ప్రచార కార్యదర్శి బాలాజీ, పీపుల్స్ ఫ్రంట్ కూటమి పిఆర్ఓ స్టీఫెన్, ఐపిసి క్యాంప్ ఆఫీస్ ఎలక్షన్స్ ఎలక్షన్స్ కంట్రోల్ రూమ్ ఇంచార్జ్ కొండలరావు మరియు పిఆర్ఓ సరిత పాల్గొన్నారు.

రాజధానికి భూములిచ్చి నేరస్థులుగా కోర్టుల చుట్టూ తిరగడం విచారకరం

-జస్టిస్ ఎన్వీ రమణ

అమరావతి, మార్చి 28:ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని కావాలని కోరుతూ భూములిచ్చిన రైతులు కోర్టుల చుట్టూ.. నేరస్థులు గా తిరిగే పరిస్థితి రావడం విచారకరమని సుప్రీంకోర్టు విశ్రాంత సీజే, జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గన్నవరం విమానాశ్రయం చేరుకున్న జస్టిస్ ఎన్వీరమణకు అమరావతి రైతులు, మహిళలు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజధాని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రం అందజేశారు.

అనంతరం ఎన్వీ రమణ మీడియాతో మాట్లాడారు. దాదాపు 1563 రోజులుగా అమరావతి రైతులు దీర్ఘకాలంగా ఉద్యమాలు చేయడం దక్షిణాధి రాష్ట్రంలో మొట్టమొదటిదని పేర్కొన్నారు. 'రైతులు రాజధాని కోసం తమ భూములు త్యాగం చేశారు. రైతుకు, భూమికి ఉన్న సంబంధం తల్లి బిడ్డలకు ఉన్న సంబంధంలాంటిదని ' పేర్కొన్నారు. అటువంటి పరిస్థితుల్లో భూములు కోల్పోవడం సామాన్య విషయం కాదని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని న్యాయం చేస్తారని, ఆలస్యంగానైనా న్యాయవ్యవస్థ లో రైతులకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతుల ఉద్యమం విజయవంతం కావాలని, విజయవాడ లో మంచి రాజధాని నిర్మాణం జరగాలని, రైతుల ఆందోళనకు తగిన ఫలితం లభించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రపతిని కలిసిన సిపిడబ్ల్యూ డీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల బృందం

న్యూఢిల్లీ, మార్చి 28:భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి భవన్ లో సిపిడబ్ల్యుడి (2022, 2023 బ్యాచ్) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల బృందం ఈ రోజు (మార్చి 28, 2024) కలిసింది. సందర్భాగం ఇంజనీర్ల బృందాన్ని ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్రపతి వాతావరణ మార్పులు, భూతాపం వల్ల కలిగే ముప్పు గుర్తించి ఇంధన సమర్థ పరిష్కార మార్గాలను యువ ఇంజినీర్లు అవలంబించి వని చేయాలని సూచించారు. ఎక్కువ కాలం మన్నే విధంగా ఇంధన సమర్థత కలిగిన, పర్యావరణ అనుకూల పటిష్టమైన భవనాలు, రహదారులు ఇతర మౌలిక సదుపాయాలు రూపొందించడానికి కుర్ని జరగాలన్నారు. వినూత్నంగా ఆలోచించి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోడానికి కృషి చేయాలన్నారు. త్రీడీ ప్రింటింగ్ యుగంలో బిల్డింగ్ టెక్నాలజీలో పెను మార్పులు వచ్చాయని రాష్ట్రపతి అన్నారు.పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టులను నిర్మించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్న రాష్ట్రపతి హరిత నిర్మాణం నేటి అవసరం అని స్పష్టం చేశారు. నిర్మాణంలో వినూత్న పద్ధతులు అనుసరించి నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు తేవాలని ఆమె ఇంజనీర్ల బృందం సభ్యులకు హితవు పలికారు.

కచ్చితత్వంతో డిజైన్లు రూపొందించడం ద్వారా సంప్రదాయ నిర్మాణ పద్ధతులకు భిన్నంగా నిర్మాణ కార్యక్రమాలు జరగాలని రాష్ట్రపతి అన్నారు. దీనివల్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడానికి, కాకుండా,వ్యర్థాలను తగ్గించి గరిష్ట వనరుల వినియోగం కోసం ఇంజనీర్లు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి అన్నారు.

ఒంటరిగా కాకుండా సహకార, ముందుచూపు, టెక్నాలజీ ఆధారిత విధానాన్ని అవలంబించాలని ఇంజనీర్లకు రాష్ట్రపతి సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రోబోలు, డ్రోన్ వంటి కొత్త, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల సంప్రదాయ ఆలోచనలకు విఘాతం కలుగుతోందని ఆమె అన్నారు. అయితే, సామర్థ్యాన్ని పెంచడానికి, మెరుగుపరచడానికి, ప్రక్రియల యాంత్రీకరణ, వనరుల వినియోగ సామర్థ్యం పెంపొందించి, ఉత్పాదకతను పెంచడానికి, వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని రాష్ట్రపతి అన్నారు. . మెరుగైన, పచ్చని, సుస్థిర భవిష్యత్తును సృష్టించడానికి అర్థవంతమైన సహకారం అందించాలని ఇంజనీర్లకు రాష్ట్రపతి సలహా ఇచ్చారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ డీజీక్యూఏ యొక్క పునర్వ్యవస్థీకరణ కోసం నోటిఫికేషన్‌ను జారీ

న్యూఢిల్లీ, మార్చి 28:'సులభతర వ్యాపారం' మరియు రక్షణ రంగంలో ఆత్మనిర్భర్తను సాధించేందుకు, రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్ట్స్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అస్యూరెన్స్ (డీ జీ క్యూ ఏ)ని వేగవంతం చేసే లక్ష్యంతో పునర్వ్యవస్థీక రణ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. నాణ్యత హామీ ప్రక్రియలు మరియు పరీక్షలు మరియు నిర్ణయం తీసుకునే దొంతరలు తగ్గించడం. ఈ పునర్వ్యవస్థీకరణ నాణ్యత హామీ ప్రక్రియ లో మార్పును మరియు ఓఎఫ్ బీ యొక్క కార్పొరేటైజేషన్ తర్వాత డీ జీ క్యూ ఏ యొక్క సవరించిన పాత్రను కూడా ప్రభావితం చేస్తుంది.

కొత్త డిపిఎస్‌యులుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేటీకరించడం, రక్షణ పరిశ్రమలో ప్రైవేట్ భాగస్వామ్యం పాత్ర పెంచడం మరియు స్వదేశీ?కరణ దిశగా ప్రభుత్వం ప్రోత్సహించడంతో, అభివృద్ధి చెందుతున్న రక్షణ తయారీ పరిశ్రమకు సమర్థవంతమైన మద్దతు కోసం డిజిక్యూఎను తిరిగి పునర్వ్యవస్థీకరణ చేయాల్సిన అవసరం ఏర్పడింది. డీ జీ క్యూ ఏ ఇప్పటికే రక్షణ రంగ తయారీ వ్యవస్థ లోని అందరు వాటాదారులతో క్రియాశీల చర్చల తర్వాత వివిధ సంస్థాగత మరియు క్రియాత్మక సంస్కరణలను చేపట్టింది.

అమలులో ఉన్న కొత్త నిర్మాణం అన్ని స్థాయిలలో పూర్తి పరికరాలు/ ఆయుధ ప్లాట్‌ఫారమ్‌కు ఏకీకృత సాంకేతిక మద్దతును అందిస్తుంది మరియు ఉత్పత్తి-ఆధారిత క్యూ ఏ లో ఏకరూపతను కూడా నిర్ధారిస్తుంది. కొత్త నిర్మాణం నిర్ధారణ పరిధులు మరియు పరీక్ష సౌకర్యాల పారదర్శక కేటాయింపును సులభతరం చేయడానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ టెస్టింగ్ మరియు ఎవాల్యుయేషన్ ప్రమోషన్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది.

ఈ అమరిక మరియూ ఆటోమేషన్ మరియు ప్రామాణిక క్యూ ఏ ప్రక్రియల డిజిటలైజేషన్న వల్ల డీ జీ క్యూ ఏతో రక్షణ పరిశ్రమ అనుబంధాన్ని గణనీయంగా మెరుగుపరిచే అవకాశం ఉంది. పునర్వ్యవస్థీకరించబడిన నిర్మాణం మరియు కొనసాగుతున్న క్రియాత్మక సంస్కరణల వల్ల భారతీయ ప్రమాణాలు లేదా తత్సమాన ప్రమాణాల లభ్యతతో/ దేశంలోని తయారీదారులకు మార్గనిర్దేశం చేయడానికి 'ఆత్మనిర్భర్ భారత్' కింద స్వదేశీ?కరణకు ఊపునిస్తాయి అలాగే ఇది ఉత్తమ నాణ్యత అర్హత కలిగిన రక్షణ ఉత్పత్తుల ఎగుమతిని కూడా పెంచుతుంది.

వచ్చేఎన్నికల్లో మతోన్మాదశక్తులను కట్టడి చేయాలి

- ఆవుల అశోక్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు

ఖమ్మం, మార్చి 28:(నేటినిజం ప్రతినిధి): దేశం ప్రశాంతంగా ఉండాలన్న కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలన్న ప్రజలకు కనీస ప్రజాస్వామ్యమైన దక్కాలంటే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ బిజెపిలను తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. గురువారం స్థానిక కారేపల్లిలో జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ...దేశమంతా అల్లర్లతో అల్లకల్లంగా మారుతుందని భవిష్యత్ తరాల మెదల్లో విష బీజాలు నాటే పని చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 400 సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని సిగ్గుగా ప్రకటిస్తున్న వైనాన్ని దేశ ప్రజలు పరిశీలించాలని ఆయన కోరారు. మన ధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తుందని, నల్ల డబ్బు బయటికి తీసుకొస్తానన్న మోడీ తీసుకురాక పోగా అధికారంలోకి వచ్చాక అవినీతిని చట్టబద్ధత కల్పించి ఎలక్ట్రో బాండ్ల రూపంలో వేలకోట్లు కార్పొరేట్ వ్యక్తుల దగ్గర నుంచి దండుకున్నారని ఆయన అన్నారు. ఆకలి సూచికలు దేశం 120 స్థానంలో ఉందని హ్యాపీ ఇండిపెండెన్స్ లో కూడా 125 స్థానంలో దేశం ఉందని ఇంత దరిద్రమైన పాలన అందిస్తున్న మోడీ సిగ్గు పడక పోగా విశ్వగురు అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశభక్తి ప్రజాతంత్ర వామపక్ష విప్లవ పార్టీలన్నీ పాసిస్ట్ బిజెపిను ఓడించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డ

కారేపల్లి క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ వద్ద సీపీ ఆకస్మిక తనిఖీలు

ఖమ్మం, మార్చి 28:ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని కారేపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. జిల్లాలో వెూహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12ఎఫ్ఎస్టి, 15ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

తొలిసారి గగనవీధుల్లో ఎగిరిన ఎల్సీఏ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్

బెంగుళూరు మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మేడిన్ ఇండియాలో భాగంగా నిర్మించిన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇవాళ తొలిసారి గగనవీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఏ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రకటించింది. తన తొలి ఫ్లయిట్‌లో ఆ విమానం సుమారు 15 నిమిషాల పాటు గగనవీధిలో విహరించినట్లు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ అధికారులు చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మార్క్ 1ఏ ఫైటర్ విమానం భారతీయ చరిత్రలో కొత్త వ్యైలురాయిని లిఖించింది. ఆ విమానం 1.15 నిమిషాలకు టేకాఫ్ తీసుకున్నది. 1.33 నిమిషాలకు అది ల్యాండ్ అయ్యింది. చీఫ్ టెస్ట్ పైలెట్ కేకే వేణుగోపాల్ ఆ ఫైటర్ విమానాన్ని నడిపారు.

క్యాన్సర్‌పై ప్రజల్లో పెరిగిన అప్రమత్తత - డాక్టర్ లిల్లీ మేరి

హైదరాబాదు మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలుగు రాష్ట్రాలలో క్యాన్సర్ కు సంబంధించిన ముందస్తు పరీక్షలు చేయించుకుంటున్న వారి సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను గతంలో తెలిగ్గా తీసుకున్న వారు కూడా ఇప్పుడు ఎందుకైనా మంచిదని ఉద్దేశంతో ముందస్తు పరీక్షలు చేయించుకుంటున్నారు. క్యాన్సర్ పై ప్రజలు అప్రమత్తమ వుతున్నారు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ప్లేగు, కలరా, మసూచి మాన వాళి మనుగడ క్రమంలో వేరువేరు దశలలో ప్రజలను గడగడ వణికించిన జబ్బులివి. ఇప్పుడు ఆ స్థానాన్ని క్యాన్సర్ ఆక్రమించింది. రాచపుండు పేరుతో ఒకప్పుడు ఉన్నత వర్గాల వారికి మాత్రమే పరిమితమైన క్యాన్సర్ ఇప్పుడు చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ కబలిస్తుంది. తాగే నీరు, తిని తిండి, వాడే వస్తువులు, జీవనశైలి కారణాలు ఏమైనా గాని క్యాన్సర్ కేసుల సంఖ్య నానాటికి విస్తృతంగా పెరిగిపోతుంది. నిజానికి క్యాన్సర్ ఆరంభంలో గుర్తిస్తే తగ్గించే అవకాశం ఉంటుంది. కానీ, క్యాన్సర్ ఇచ్చే సూచనలను గుర్తించకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల అది ముదిరి చివరకు ప్రాణాంతకం అవుతుంది. 30 సంవత్సరాల దాటిన మహిళలు, పురుషులకు ఇప్పుడు పలు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. ఇన్నాళ్లు వాటిని ఎవరు పట్టించుకునే వారు కాదు. కానీ, ఇటీవల కాలంలో పలువురు సెలబ్రిటీలు క్యాన్సర్ బారిన పడిన సంఘటనలు వెలుగులోకి వస్తుండడంతో ప్రజలు కూడా స్క్రీనింగ్ పరీక్షలపై దృష్టి సారిస్తున్నారు. దీంతో కొన్ని ఆస్పత్రులలో ప్రత్యేక ప్యాకేజీలో ఆ పరీక్షలను కూడా జత కలుపుతున్నారు. ముఖ్యంగా హెల్త్ ప్యాకేజీల్లో మహిళల కోసం ప్రత్యేకంగా గర్భాశయ రొమ్ము పరీక్షలు, అల్ట్రా సౌండ్ పరీక్షలను క్యాన్సర్ నిర్ధారణ కోసం చేస్తున్నారు. ఇక కార్పొరేట్ క్యాన్సర్ ఆసుపత్రులలో అయితే కేవలం క్యాన్సర్ ప్రత్యేక ప్యాకేజీలను ప్రవేశపెడుతున్నారు అని లిల్లీ మేరి తెలిపారు.

మొదట్లో గుర్తిస్తే...

చాలామందిలో క్యాన్సర్ లక్షణాలు కనిపించినప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనితో మూడవ దశ, నాలుగో దశలో వైద్యులకు సంప్రదిస్తున్నారు. అప్పటికే పరిస్థితి విషమిస్తుంది. క్యాన్సర్ ను మొదటి, రెండో దశలో గుర్తిస్తే పూర్తి కాలం జీవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రాథమిక దశలో చికిత్స చేయించుకుంటే 80 శాతం, రెండవ దశలో 70%, మూడో దశలో 40%, 4వ దశలో 20శాతం బతికే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

క్యాన్సర్ పై నాలుగు విధాల యుద్ధం:

నాలుగు రకాల అస్త్రాలతో క్యాన్సర్ పై విజయం సాధించవచ్చని లిల్లీ మేరి చెప్తున్నారు. అది ఏమిటంటే టీకాలు, ముందు పరీక్షలు, జీవనశైలి మార్పులు, కీమో ప్రివెన్షన్ ఉదాహరణకు హ్యూమన్ పాపిలోమా వైరస్ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చు. అలాగే ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించవచ్చు. జీవనశైలి మార్పులు అంటే పొగాకు వినియోగం, మద్యపానం, ధూమపానము వంటి క్యాన్సర్ కారక అలవాటులను మానుకోవటం. కీమో ప్రివెన్షన్ అంటే కొన్ని రకాల మందులను వాడటం ద్వారా క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడటం. ఒక్కసారి క్యాన్సర్ వచ్చి తగ్గిన వారికి కూడా వైద్యులు ఈ మందులు ఇస్తారు అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

క్యాన్సర్... ముందస్తు హెచ్చరికలు:

శరీరంలోని ఆరోగ్యవంతమైన కణాలు మార్పిడి చెందుతూ, అసాధారణంగా పెరిగిపోవడంతో క్యాన్సర్ మొదలవుతుంది. ఈ ప్రక్రియ జరగడానికి చాలా కాలం పడుతుంది. ఈ సమయంలో మన శరీరం పలు హెచ్చరికలు జారీ చేస్తుంది. అందులో కొన్ని కారణం లేకుండా బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, కారణం లేకుండా తరచుగా జ్వరం రావడం, విపరీతమైన అలసట, క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్న భాగంలో విపరీతమైన నొప్పి వదేవదే వస్తుంటుంది. చర్మ క్యాన్సర్ అయితే చర్మం నల్లగా మారటం, దురద, ఎర్రగా రావడం, పుట్టుమచ్చల పరిమాణాల్లో మార్పులు. జీర్ణాశయ క్యాన్సర్ అయితే జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుంది. కారణం లేకుండా నాలుకపై తెల్లటి ముచ్చలు వస్తాయి. దీర్ఘకాలంగా ఎడతెగని దగ్గు, గొంతు బొంగురు పోవడం వంటివి. ఎక్కువకాలం శరీరంపై పండ్లు ఉంటే నోటిలో తరచూ పుండ్లు వస్తుంటే, అకారణంగా ముక్కు, నోటి ద్వారా రక్తస్రావం జరుగుతుంటే, మలమూత్రములో రక్తం పడుతుంటే, రొమ్ములో ఎక్కడైనా నొప్పిలేని గడ్డలు ఉంటే, చంకలు, గజ్జల్లో గ్రంధులు వాపుగా ఉంటే ఇవి క్యాన్సర్ కు ముందస్తు హెచ్చరికలు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ఈ జాగ్రత్తలు అవసరం:

మన జీవనశైలిలో చేసుకునే చిన్న చిన్న మార్పుల ద్వారా పలు రకాల క్యాన్సర్లు రాకుండా నిరోధించవచ్చు, అవి ఏమిటంటే పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల 90% ఓరల్ క్యాన్సర్లు వస్తాయి కాబట్టి పొగాకు, ధూమపానం, మద్యపానము మానివేయాలి. పంపుల్లో వచ్చే నీటిలో రకరకాల కార్సినోజెన్లు, హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీసే రసాయనాలు ఉంటాయి కాబట్టి అలాంటి నీటిని యధాతరంగా తాగకుండా కాచిచల్లార్చి వడపోసి తాగాలి. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సిన్ గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ను పలు రకాల ఇతర క్యాన్సర్లను నిరోధిస్తుంది. నీళ్లు ఎక్కువగా తాగుతుంటే, యూరిన్లో పేరుకు పోయే క్యాన్సర్ కారక ఏజెంట్లను ఆ నీరు ఎప్పటికప్పుడు బయటకు తోసేస్తుంది. దీనివల్ల మూత్రకోస క్యాన్సర్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ పండ్లు, కూరగాయలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తింటూ, నిత్య వ్యాయామం చేసే వారికి క్యాన్సర్ ముప్పు చాలా తక్కువ. మైక్రో న్యూట్రీషియన్లు ఎక్కువగా ఉండే ఆకుపచ్చని కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ప్లాస్టిక్ విస్తర్లు, కప్పులు, ప్లేట్లలో వేడివేడి ఆహార పదార్థాలు పెట్టుకుని తినడం మానేయాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల జోలికి వెళ్లకపోవడం మంచిది. ఫ్రిజ్లో నిల్వ ఉంచిన ఆహారం తినవద్దని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

తిరుపతి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈవో సమీక్ష

తిరుపతి, మార్చి 28:తిరుపతి కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈవో అన్ని విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 4న అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవ్రతాయన్నారు.ఏప్రిల్ 5న ధ్వజారోహణం, 9న గరుడ సేవ , ఉగాది పండుగ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉందన్నారు. 10న హనుమంత వాహనం, 13న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. వాహన సేవలు ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10గంటలవరకు , రాత్రి 7 నుంచి 9 గంటల వరకు నిర్వహిస్తారన్నారు . ఏప్రిల్ 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, ఏప్రిల్ 21 నుంచి 23వ తేదీ తెప్పోత్సవాలు జరుగనున్నాయని వివరించారు.బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి వాహనసేవల ముందు భక్తులను ఆకట్టుకునేలా భజనలు, కోలాటాలు, ఇతర కళాబృందాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు సేవలందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను రప్పించాలన్నారు. భక్తులు రామకోటి రాసేందుకు వీలుగా పుస్తకాలు అందించాలని వెల్లడించారు.

కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతాం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 28:కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి కుటుంబానికి పేద ప్రజల బాధలు తెలియవని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆస్తులు కాపాడుకోవడం వివేక్ వెంకటస్వామి కుటుంబం ఆరాటపడుతుందని విమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.

కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల తీసివేతకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ గెలిస్తే బహజనులు సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో ఈడీ దాడులు సరికాదని అన్నారు. పంటలకు నీరందక రైతులు నష్టపోతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ అంతా భూటకమని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను గద్దె దించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పరీక్ష షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు

న్యూఢిల్లీ, మార్చి 28: జేఈఈ మెయిన్ (సెషన్-2) పరీక్ష షెడ్యూల్‌లో మరోసారి స్వల్ప మార్పు చోటు చేసుకుంది. గత నెలలో ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. తాజాగా ఈ పరీక్షలను ఏప్రిల్ 4 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. సిటీ ఇంటిమేషన్ స్లిప్పుల విడుదల సందర్భంగా గురువారం ఇచ్చిన ప్రకటనలో ఈ తేదీలను పొందుపరిచింది. అంతకుముందు షెడ్యూల్ విడుదల సమయంలో ఏప్రిల్ 1 నుంచి 15 మధ్య జెఈఈ మెయిన్ 2 పరీక్షలు జరుగుతాయని పేర్కొన్ననేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆ తర్వాత ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ షెడ్యూల్‌లోనూ మార్పులు చేయడం గమనార్హం.

సవరించిన షెడ్యూల్ ప్రకారం.. జేఈఈ మెయిన్ పేపర్-1 (బీఈ/బీటెక్) పరీక్ష ఏప్రిల్ 4, 5, 6, 8, 9 తేదీల్లో జరగనుండగా; పేపర్ ? 2 పరీక్ష ఏప్రిల్ 12న నిర్వహించనున్నారు. పేపర్-1 పరీక్ష రెండు షిఫ్టుల్లో (ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు) జరగనుంది. అలాగే, పేపర్-2 పరీక్ష ఒకే షిఫ్టు (ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు) నిర్వహించనున్నారు.

ఇదిలాఉండగా.. అభ్యర్థులకు సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జేఈఈ అధికారిక వెబ్‌సైట్‌లో తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, కోర్సు, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేయడం ద్వారా పరీక్ష కేంద్రం వివరాలను తెలుసుకోవచ్చు. ఈ స్లిప్పులో పరీక్ష కేంద్రం, నగరం, తేదీ, సమయం, విధివిధానాలు తదితర సమాచారం ఉంటుంది. ఈ పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు త్వరలోనే విడుదల చేయనున్నారు.

మీడియా నిజాయితీ, సమగ్రత జవాబుదారీతనానికి కట్టుబడి ఉండాలి

-తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశాంక్ గోయెల్

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వియత్నాం నుండి మీడియా నిపుణుల కోసం జర్నలిజం మరియు పబ్లిక్ రిలేషన్స్‌పై రెండు వారాల శిక్షణా కార్యక్రమం 28 మార్చి 2024 న ముగిసింది. శిక్షణార్థులు మార్చి 29, 30 తేదీలలో ఢిల్లీ, ఆగ్రాలను సందర్శించి, మార్చి 31, 2024న వియత్నాంకు బయలుదేరుతారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎఐఆ ప్రోగ్రాం కింద భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసింది మరియు తెలంగాణ ప్రభుత్వంలోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థద్వారా నిర్వహించబడింది.

తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ- డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయెల్, మాట్లాడుతూ, వేగవంతమైన సాంకేతిక పురోగతి మరియు అభివృద్ధి చెందుతున్న కమ్యూనికేషన్ వ్యవస్థలతో కూడిన యుగంలో, మీడియా నిపుణులు సత్యాన్ని అనుసరించడంలో, ఖచ్చితమైన సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో, తద్వారా ప్రజాస్వామ్య పునాదులు, మరియు ప్రపంచ అవగాహనను బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న మీడియా స్థితిలో, శిక్షణ అనేది ఒక్క సారి మాత్రమే నిర్వహించే వ్యవహారం కాదని, మీడియా నిపుణులు తమ కెరీర్‌లో వివిధ దశలలో శిక్షణా కార్యక్రమాలకు హాజరవడం ద్వారా వారి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మరియు తాజాగా ఉంచుకోవాలని సూచించారు. భారతదేశంలో వైవిధ్యమైన మరియు క్రియాశీలక ప్రింట్ మీడియా వ్యవస్థ, లో భారీ సాంకేతిక పురోగతి సాధించిన డిజిటల్ మీడియా, ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విటర్), ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శశాంక్ గోయెల్, అన్నారు. "ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియా నుండి సీనియర్ జర్నలిస్ట్‌లు, విద్యావేత్తలు మరియు విషయ నిపుణులు, వియత్నాం నుండి వచ్చిన మీడియా నిపుణులతో వారి నైపుణ్యం, దృక్కోణం మరియు ఉత్తమ అభ్యాసాలను పంచుకున్నారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వియత్నాంలోని మీడియా నిపుణులను తమ దేశంలోని మీడియా పరిశ్రమకు అర్థవంతమైన సహకారం అందించడానికి సన్నద్ధం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.. మీడియా నిపుణులు తమ ప్రధాన విలువలైన నిజాయితీ, సమగ్రత మరియు జవాబుదారీతనానికి కట్టుబడి ఉండాలని మరియు సమాజంలోని వివిధ వర్గాలకు, ముఖ్యంగా బలహీనులు మరియు వెనుకబడిన వారికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణా కార్యక్రమం కేవలం తరగతి గదికే పరిమితం కాలేదు. "మేము హైదరాబాద్, వరంగల్, నాగార్జునసాగర్ , జహీరాబాద్ మొదలైన ప్రాంతాలలో అనేక క్షేత్ర సందర్శనలను ఏర్పాటు చేసాము, మీడియా నిపుణులు జర్నలిజం మరియు మీడియా సంబంధాలకు సంబంధించిన సమస్యలను అలాగే భారతదేశం -ముఖ్యంగా తెలంగాణయొక్క మిశ్రమ సంస్కృతి మరియు వారసత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి వీలు కల్పించాము." అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం భారత్, వియత్నాం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వియత్నాంమీడియా నిపుణులు సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు మరియు 'సామి సామి' మరియు 'నాటు నాటు' అనే రెండు జనాకర్షక పాటల మనోహరమైన సంగీతానికి నృత్యం చేశి హాజరైన ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచారు. ఒక వియత్నామీస్ పాట ప్రేక్షకులకు మరింత ఉత్సాహాన్ని పంచి, నృత్యం చేసేట్లు చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ శశాంక్ గోయెల్, ఐఏఎస్‌కోర్సు పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్‌లను అందజేశారు. డాక్టర్ మాధవి రావులపాటి, కోర్స్ డైరెక్టర్ ఉ హెడ్ (అఒఖ)సభకు స్వాగతం పలికి, వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు.

రాబోయే రోజుల్లో వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులను తొలగింపు

- అర్జెంటీనా అధ్యక్షుడు జావియెర్ మిలీ సంచలన నిర్ణయం

అర్జెంటీనా మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అర్జెంటీనా అధ్యక్షుడు జావియెర్ మిలీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాబోయే రోజుల్లో వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నారు. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ నివేదించింది.ఆ నివేదిక ప్రకారం.. మరి కొద్ది నెలల్లో 70 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని జావియెర్ యోచిస్తున్నారు. ఆర్థికంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించుకునేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు బ్లూమ్‌బర్గ్ నివేదిక తెలిపింది. ఆ దేశంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల ఒప్పందం త్వరలోనే ముగియనుంది. గతేడాదే వీరి కాంట్రాక్ట్ ముగిసినప్పటికీ ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. అయితే, వీరి కాంట్రాక్ట్‌ను రెన్యువల్ చేసే ఆలోచన తమకు లేదని అధ్యక్షుడు గతేడాది డిసెంబర్‌లోనే ప్రకటించిన విషయం తెలిసిందే.అర్జెంటీనాలో మొత్తం 35 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. అందులో తొలగించే ఉద్యోగుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ వేల మందిని ఒకేసారి తీసేయాలని నిర్ణయించడమే ఆ దేశంలో ఇప్పుడు సంచలనమవుతోంది. అధ్యక్షుడి నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే కొన్ని సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి.

పులి సంగప్ప గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డి మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో అమ్మ ఒడి హోటల్లో పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం మరియు మిత్రబృందం ఆధ్వర్యంలో పులి సంఘప్ప గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి సంగప్ప గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేస్తూ ప్రతి మనిషి పుట్టడం సహజమే అలాంటి పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్నామంటే అట్టి పుట్టినరోజు నలుగురికి ఆదర్శంగా ఉండేలా మనిషి పుట్టినప్పటి నుండి అతని యొక్క కాలాన్ని సరైన మార్గంలో సద్వినియోగం చేసుకుంటే నలుగురికి ఆదర్శంగా, మార్గదర్శకంగా, చరిత్ర చెప్పుకోదగ్గ విధంగా ఉంటుందని కొనియాడుతూ అట్టి పుట్టినరోజుకు నిదర్శనంగా పులి సంఘప్ప గౌడ్ జన్మదిన వేడుకలను గుర్తించదగ్గ విధంగా చెప్పుకోవచ్చని తెలియజేశారు.ఈ యొక్క జన్మదిన వేడుకలలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కూరెళ్ళ సదానంద్, కరాటే మాస్టర్ అశోక్, మోమిన్ పెట్ మండలం బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి మరియు మిత్ర బృందం పాల్గొన్నారు.

నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం



ఖమ్మం, మార్చి 28:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో గురువారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం సారథినగర్ లోని గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్లో జరిగిన పిల్లి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి, వాసవి గార్డెన్స్ లో జరిగిన సారిక పాపారావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.

కూసుమంచి మండలం గైగొళ్లపల్లి గ్రామంలో సంగబత్తుల లక్ష్మారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి.:

-ఎన్నికల వ్యయ నియంత్రణ తో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా చర్యలు.

-ఎంఫోర్స్మెంట్, గ్రీవెన్స్ కమిటీ, సమన్వయ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా ఎస్పీ రూపేష్.

సంగారెడ్డి మార్చి 28(నేటి నిజం ప్రతినిధి) జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలోని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎంన్ఫోర్స్మెంట్ కమిటీ, గ్రీవెన్స్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఎస్పీ రూపేష్ లు మాట్లాడారు.

ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాలు , జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించ డానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో పట్టుబడిన నగదుకు రసీదు అందించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అందజేయాలన్నారు. చెక్ పోస్టుల్లో అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. తనిఖీల సందర్భంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. బార్డర్ చెక్పోస్టుల్లో తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణ 24 గంటలు ఉండాలన్నారు. అభ్యర్థులు సువిధ యాప్ లో అన్ని అనుమతులు పొందవచ్చని తెలిపారు .

ఎన్నికల్లో రాజకీయ నాయకుల ఖర్చు 90 లక్షలకు మించ రాదన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే రోడ్ షోలు ఫంక్షన్లలో భోజనాలు ఖర్చు లను ఎఫ్ ఎస్ టి టీములు రికార్డు చేయాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్ ప్రచారాలు నిలిపివేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారి అనుమతితో రాజకీయ పార్టీల అభ్యర్థులు ఖర్చుల వివరాలు అకౌంటింగ్ టీం అభ్యర్థి నగదు తీసుకెళ్లేవారు తగిన ఆధారాలు చూపించాలన్నారు.

జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ తనిఖీల సమయంలో చెక్పోస్టులవద్ద ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా తగిన సూచనలు చేయాలని తనిఖీల్లో పట్టుబడ్డ నగదుకు రసీదు అందించాలని తెలిపారు . రాజకీయ నాయకులకు సంబంధించిన నగదు తరలింపు పై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి నగదు పట్టుబడితే ఎఫ్ఐఆర్ బుక్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రచార వాహనాల కు అనుమతి పత్రాలను పరిశీలించాలన్నారు వాహనాల నెంబర్లు పరిశీలించాలి. ప్రచారాల్లో డీజే లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి దాన్యం తీసుకొని వచ్చే వాహనాలను తనిఖీ చేయాలన్నారు. మన రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వాహనాలకు అనుమతులు ఉన్నాయన్నారు సోషల్ మీడియాలో వచ్చే రూమర్స్ పై 24 గంటల్లో వివరణ ఇవ్వాలని, ఎంక్వైరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీవోలు ఎక్సైజ్ ఫారెస్ట్ సకల సిబ్బంది ఏ ఆర్ ఓ లు , నోడల్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డి ఎఫ్ ఓ శ్రీధర్ ,ఎల్ డి ఏం గోపాల్ , ఏ ఆర్ ఓ లు, ఆర్ టి ఓ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, అటవీశాఖ అధికారులు , ,ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు

దివ్యాంగులకు ఈనెల 30న బస్సు పాసుల మేళా

హైదరాబాద్, మార్చి 28: గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఉన్నటువంటి దివ్యాం గులకు మనోహరాబాద్ మండల కార్యాలయంలో ఈనెల 30న బస్సు పాసుల(ఐబీబ జాజీబబ) స్పెషల్ క్యాంప్ మేళాను నిర్వహిస్తామని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం వది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దివ్యాంగులకు బస్సు పాసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు.

మనోహరాబాద్, పాలాట, ధర్మరాజ పల్లి, కునాయిపల్లి, కూచారం, పోతారం, జీడిపల్లె, దండుపల్లి, లింగారెడ్డి పేట్, చాట్ల గౌరారం, కొండాపూర్, పరికి బండ, రామాయ పల్లి, రంగాయిపల్లి, ముప్పిరెడ్డి పల్లి, ఆగ్రహారం తదితర పరిసర ప్రాంతాల్లో నివసించే దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగులు వారితో పాటు ఒక పాన్ఫోటో, సదరం సర్టిఫికెట్, ఆధార్కార్డ్, ఐడీ కార్డు, సర్వీస్ ఛార్జ్ రూ.50 తీసుకురావాల్సి ఉంటుందని వివరించారు.

భద్రకాళి దేవస్థానంలో హుండీ లెక్కింపు..

హన్మకొండ, మార్చి 28: (నేటినిజం ప్రతినిధి)వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో గురువారం రోజున హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ 39,33,240=00 (అక్షరాల ముప్పది తొమ్మిది లక్షల ముప్పది మూడు వేల రెండు వందల నలబై రూపాయలు) ఆదాయం సమకూరినది. ఇట్టి ఆదాయం దేవాలయ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమచేయనైనది. విదేశీ కరెన్సీ 387 అమెరికా డాలర్లు, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్ మరియు 31 మలేషియా రిజ్గేట్స్ లభించాయి. హుండీలో వెళ్ళిన వెండి మరియు బంగారం తిరిగి హుండీలో వేయడం జరిగినది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంను ఎం.అనిల్ కుమార్, దేవాదాయ శాఖ కార్యాలయ పరిశీలకులు పర్యవేక్షించారు. లక్ష్మి వేంకటేశ్వర సేవ సమితి 100 మంది సభ్యులు, దేవాలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి శేషు భారతి తెలిపారు.

కవులు తమ రచనల ద్వారా ప్రజల కష్టాలు, కన్నీళ్లను ప్రపంచానికి చాటాలి

-కార్డినల్ బిషప్ పూల ఆంథోని పిలుపు

హైదరాబాద్ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కవులు, రచయితలు

తమ రచనల ద్వారా ప్రజల కష్టాలు, కన్నీళ్లను ప్రపంచానికి చాటాలని ఆర్చ్ డయాసిస్ ఆఫ్ హైదరాబాద్ కార్డినల్ బిషప్ ఆంథోని పూల పిలుపునిచ్చారు.

బుధవారం ఇక్కడ బిషప్ హౌస్ లో గుంటూరుకు ఎసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కనపాల జోసఫ్ తెలంగాణకు చెందిన నందిని సిధారెడ్డి కవిత్వం పరిశీలనపై రాసిన పుస్తకాన్ని బిషప్ ఆంథోని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిషప్ ఆంథోని మాట్లాడుతూ, తాను కూడా చిన్నప్పటి నుంచి కష్టపడడంతో పాటు దేవుని దయ తోడై ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. సమాజంలో రోజురోజుకు విలువలు పతనం కావడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాల్యం నుంచే పిల్లలకు సమాజం పట్ల వ్యవహరించాల్సిన తీరు, విలువలను బోధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కనపాల జోసఫ్, బిషప్ కనపాల కిరణ్ ,క్రిస్టియన్ నేత రాబర్ట్ బ్రూసీ, టీపీసీసీ నేత దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

హైదరాబాద్, మార్చి 28:కాముని చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీ పనులను వేగ వంతం చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు(ఓఒం ఐతీతిబష్ఠనిజీ ఖీజీనీ) అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్లోని రెయింబో విస్టాస్ రాక్ గార్డెన్ పక్కన నిర్మిస్తున్న ఎస్టీపీ పనులను ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో చెరువుల పరిరక్షణ, సుందరీకరణలో భాగంగా చెరువులలోకి మురుగునీరు చేరకుండా మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ పనులు పూర్తయితే చెరువుల్లోకి స్వచ్ఛమైన నీరు చేరుతుందని.. తద్వారా చెరువు ఆహ్లాదకరంగా మారుతాయన్నారు.

చెరువులలో దుర్గంధం మాయమవుతుందని, పరిసర ప్రాంతాల్లో దోమల బెడద తప్పుతుందన్నారు. చేపట్టిన పనుల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు, స్థానిక నేతలు అధికారులున్నారు.

నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్లో పబ్లిక్ పాలసీ మరియు గవర్నెన్స్పై కంబోడియాలోని సివిల్ సర్వెంట్ల కోసం రెండు వారాల పాటు సాగే 4వ శిక్షణా కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 28:పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్పై కంబోడియాలోని సివిల్ సర్వెంట్ల కోసం రెండు వారాల పాటు సాగే 4వ శిక్షణ కార్యక్రమం ముస్సోరీలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ లో ఈరోజు ప్రారంభమవుతుంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం 26 మార్చి, 2024 నుండి 6 ఏప్రిల్, 2024 వరకు నిర్వహించబడుతోంది.

ముస్సోరీ మరియు న్యూఢిల్లీలో జరగనున్న ఈ కార్యక్రమానికి 39 మంది కంబోడియా అధికారులు, తనిఖీ మంత్రిత్వ శాఖ మరియు విద్య, యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నుండి డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, చీఫ్ ఆఫీస్గా పనిచేస్తున్నారు.కార్యక్రమంలో NCGG డైరెక్టర్ జనరల్ ప్ర పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి శ్రీ ఎ. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలు, నాగరికతలను వివరించారు. మెరుగైన విధాన రూపకల్పన, సేవా డెలివరీ, సంస్థలను మార్చడం మరియు పౌరులను ప్రభుత్వానికి చేరువ చేయడం కోసం భారతదేశంలో డిజిటల్ సాంకేతికతను ఎలా స్వీకరించారో హైలైట్ చేస్తూ భారతదేశ పాలనా నమూనాను కూడా DARPG , సెక్రటరీ "పారదర్శకత మరియు జవాబుదారీతనం తీసుకురావడానికి మరియు సుపరిపాలనను నిర్ధారించడానికి సంస్థల డిజిటలైజేషన్ అవసరం" అని అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ మెకానిజం, DARPG, NESDA మరియు ఖేలో ఇండియా ప్రోగ్రామ్ కింద పెన్షన్ల సంక్షేమం గురించి ఆయన వివరంగా వివరించారు. తన వ్యాఖ్యల సందర్భంగా ఆయన అధికారులను గ్రూపులుగా పనిచేసి, చేపట్టే కీలక విధానాలు, కార్యక్రమాలపై ప్రజెంటేషన్లు చేయాలని సూచించారు.

నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అనేది భారత ప్రభుత్వంలోని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ల మంత్రిత్వ శాఖలోని అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవెన్స్ డిపార్ట్మెంట్ కింద ఒక స్వయంప్రతిపత్త సంస్థ. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో NCGG 17 దేశాల పౌర సేవకులకు శిక్షణ ఇచ్చింది. బంగ్లాదేశ్, కెన్యా, టాంజానియా, ట్యునీషియా, సీషెల్స్, గాంబియా, మాల్దీవులు, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, లావోస్, వియత్నాం, నేపాల్, భూటాన్, మయన్మార్, ఇథియోపియా, ఎరిట్రియా మరియు కంబోడియా.

అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్. జా బిష్త్, గవర్నెన్స్ మరియు విక్షిత్ భారత్ ఏ2047లో మారుతున్న నమూనాను కలిగి ఉన్న కోర్సు యొక్క అంశాల గురించి క్లుప్త పరిచయాన్ని అందించారు.

డాక్టర్ సంజీవ్ శర్మ, కో-కోర్సు కోఆర్డినేటర్ శిక్షణ కార్యక్రమం యొక్క మొత్తం పర్యవేక్షణ మరియు సమన్వయాన్ని నిర్వహిస్తారు.

భర్తను కట్టేసి కొట్టి చంపిన భార్య..

కరీంనగర్, మార్చి 28: కరీంనగర్ జిల్లా సుభాష్ నగర్ లో దారుణం జరిగింది. భర్తను కట్టేసి కొట్టి చంపింది ఓ భార్య. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా సుభాష్ నగర్ లో గురువారం జరిగింది. తరచూ గొడవ చేస్తున్నాడనే కోపంతో ఈ హత్యకు పాల్పడింది.. వివరాలలోకి వెళితే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న రోహిత తన భర్త హేమంత్ తో కలసి ఇక్కడ ఉంటున్నది..

భర్త రోజు తాగివచ్చి ఇంటిలో గొడవ చేస్తుండటంతో భరించలేని భార్య పడుకున్న భర్తను తాళ్లతో మంచానికి కట్టివేసింది.. తర్వాత అతడి పై వేడి నీళ్ళు పోసింది. అనంతరం కర్రతో చితకొట్టింది.. దీంతో తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు.. అక్కడే హేమంత్ చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం మృతిచెందాడు. 3 టౌన్ పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ నేతల జేబుల్లోకి రైతుల సొమ్ము : బీఆర్ఎస్

హైదరాబాద్, మార్చి 27: తెలంగాణ రైతుల సొమ్ము కాంగ్రెస్ నేతల జేబుల్లోకి వెళ్తున్నదని బీఆర్ఎస్ పార్టీ అనుమానం వ్యక్తం చేసింది. కరువు పరిస్థితులతో రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పదే పదే ఢిల్లీకి వెళ్లడం దీనికి ఊతమిస్తుందని అభిప్రాయపడింది. ఈ మేరకు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వివరించింది.

వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు ప్రతి సీజన్లో పెట్టుబడిసాయం అందించేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చింది. ప్రతి ఏడాది నవంబర్- డిసెంబర్ మధ్యలో దాదాపు 7 వేల కోట్ల నగదును రైతుల ఖాతాలో జమ చేసేది. గత ఏడాది కూడా ఇలాగే రైతుబంధు డబ్బులు పంచేందుకు అంతా సెట్ చేసుకుంది. కానీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా రైతుబంధు డబ్బులు వంపిణీ చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు నిధులను అందజేస్తామని కాంగ్రెస్ రైతులకు హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా కూడా దాని గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు రైతుబంధు డబ్బులను జమ చేయలేదు. డిసెంబర్ చివరి నాటికి రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తామని డిసెంబర్లో సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. కానీ డబ్బులు జమ చేయలేదు. మళ్లీ ఫిబ్రవరిలో కూడా ఇలాంటి హామీనే ఇచ్చారు. మొదట మార్చి 15వ తేదీన రైతుబంధు డబ్బులు జమచేస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆ డెడ్లైన్లో మార్చి 31వ తేదీకి మార్చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.18,118 కోట్ల అప్పులను తీసుకొచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీస్, హద్దోలను తాకట్టు పెట్టింది. ఇది కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమికరించిన రూ.8వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కూడా ఇతర రాష్ట్రాలకు అమ్మేసింది. పెద్ద ఎత్తున లోన్లు తీసుకోకుండానే గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులను జమ చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం పూర్తిగా అందించలేదు.

కాంగ్రెస్ పార్టీ ఖాతాలు నిలిచిపోయాయని.. తాము ప్రచారానికి డబ్బులు ఖర్చు పెట్టలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ప్రెస్మీట్ పెట్టి మరీ గతంలో చెప్పారు. కానీ ముంబైలో భారత్ జోడో యాత్ర పేరుతో భారీ ర్యాలీలు నిర్వహించారు. అలాగే తెలంగాణలోనూ పెద్ద ఎత్తున సభలు పెట్టారు. దీన్ని బట్టి చూస్తుంటే తెలంగాణ రైతుల సొమ్మును కాంగ్రెస్ పార్టీ నేతల జేబుల్లోకి మళ్లిస్తున్నారనే అనుమానం కలుగుతోంది. రాష్ట్రంలో రైతులు కరువుతో బాధపడుతున్నప్పటికీ.. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు మాటిమాటికి ఢిల్లీ వెళ్లడం ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది.

కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తోంది: సునితా కేజ్రీవాల్

న్యూఢిల్లీ, మార్చి 28: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నదని ఆయన భార్య సునితా కేజ్రీవాల్ తెలిపారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో కేజ్రీ ఉన్న విషయం తెలిసిందే. మరో నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీని పొడిగించారు. ఆ ప్రకటన రావడానికి కొన్ని క్షణాల ముందు ఆమె ఈ విషయాన్ని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగాలేదని, మన సీఎంను వేధిస్తున్నారని, ప్రజలు దీనికి తగిన సమాధానం ఇస్తారని సునితా కేజ్రీవాల్ అన్నారు. రౌజ్ ఎవన్యూ కోర్టు ప్రాంగణంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్చి 21వ తేదీన మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. తొలుత మార్చి 28వ తేదీ వరకు రిమాండ్‌కు పంపారు. ఇవాళ మళ్లీ ఆ కస్టడీని ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పొడిగించారు.

చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు : ఏపీ సీఎం జగన్

అమరావతి, మార్చి 28:చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కి పోతామని, ఆ తప్పు చేయవద్దని ఏపీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన మేమంతా సిద్ధం ఎన్నిక ల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికలు చంద్రబాబు కు ఇవే చివరి ఎన్నికలు కావాలని అన్నారు. నారావారి పాలన రాకుండా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.

ఏపీలో జగన్‌ను ఎదుర్కొనేందుకు తోడేళ్లంతా ఏకమయ్యారని దుయ్యబట్టారు. తమ హయాంలో మూడు రాజధానిలు మొదలు, కొత్తగా మరో 13 జిల్లాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 14 సంవత్సరాల పాటు పరిపాలించిన వ్యక్తి చంద్రబాబు ఏ ఒక్క మంచి స్కీం చేపట్టలేదని విమర్శించారు. చంద్రబాబు అంటే వెన్నుపోట్లు , బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు, వ్యవసాయం దండుగ అని గుర్తు కొస్తాయని, బాబు వస్తే కరువు వస్తుందని గుర్తుకొస్తుందని పేర్కొన్నారు.

50 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీలకు ఇస్తున్నామని తెలిపారు. 2014లో ఇచ్చిన హామీ బాబు పాలనలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని, మ్యానిఫెస్టోను చెత్తబుట్టలో వేసే నాయకులు అవసరమా అంటూ ప్రజలను కోరారు. తాము 99 శాతం హామీలు అమలు చేశామని అన్నారు.

వివాహ మహోత్సవానికి హాజరైన వైరా ఆత్మకమిటీ చైర్మన్

ఖమ్మం, మార్చి 28:(నేటినిజం ప్రతినిధి): వైరా మండలంలో పాలడుగు, అష్టగుర్తి, వైరా ఎన్ ఎన్ గార్డెన్ లో జరుగుతున్న పలు వివాహ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు దంపతులు ఆశీర్వదించారు.

సీసీఎంబీతో ఫ్రాన్స్ పరిశోధన సంస్థ ఒప్పందం

హైదరాబాద్, మార్చి 27:హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యూలార్ బయాల జీతో ఫ్రాన్స్‌కు చెందిన మెడికల్ రీసెర్చ్ సంస్థ పాస్చర్ ఒప్పందం కుదుర్చుకున్నది. వైద్యా, ఆరోగ్య రంగంలో పరిశోధనల్లో సీసీఎంబీ సాయం అందించనుంది.

గురువారం సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందికూరితో ఫ్రాన్స్ ఎంబసీ దౌత్యవేత్త థిరీ మాథౌ ప్రత్యేకంగా భేటీయ్యారు. ఈ మేరకు పాస్చర్ ఒప్పందంపై ఇరువురి మధ్య చర్చలు జరిగినట్లుగా తెలిపారు. కాగా ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వైద్య, ఆరోగ్య రంగంలో జరిగే పరిశోధనల్లో కీలక పాత్రను పోషిస్తుందన్నారు.

ఆహ్వానం

కెవిఆర్ స్మారకోపన్యాస సభ

స్మారకోపన్యాసం
అంశం
చరిత్రతో సంభాషణ - వర్తమానం
అధ్యక్షత
చెంచయ్య
వక్త
కొప్పర్తి వెంకటరమణ మూర్తి
చరిత్ర కవి, విశ్లేషకులు



కెవిఆర్ పుస్తకావిష్కరణలు
అడవులు మండుతున్నాయి
ఆవిష్కర్త: వేములపల్లి రాధిక (జనసాహితి)



లూసన్ జీవితం, సాహిత్యం
ఆవిష్కర్త: రివేరా (విరసం)

లంచ్ : 1.30 గం.
31.03.2024, ఆదివారం, ఉ. 10.30 గం.
బాలోత్సవ్ భవన్, రాఘవయ్య పార్క్ దగ్గర, బందర్ రోడ్, విజయవాడ

కె.వి.ఆర్. - శారదాంబ స్మారక కమిటీ, విజయవాడ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ ణ+ూూ యొక్క పునర్వ్యవస్థీకరణ కోసం నోటిఫికేషన్‌ను జారీ

న్యూఢిల్లీ, మార్చి 28:'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరియు డిఫెన్స్‌లో స్వావలంబన సాధించేందుకు, రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్ట్స్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అస్యూరెన్స్ (ఆఉఖిం)ని వేగవంతం చేసే లక్ష్యంతో పునర్వ్యవస్థీకరణ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. నాణ్యత హామీ ప్రక్రియలు మరియు ట్రయల్స్ మరియు నిర్ణయం తీసుకునే పొరలను తగ్గించడం. ఈ రీ-ఆర్గనైజేషన్ క్వాలిటీ అస్యూరెన్స్ మెథడాలజీలో మార్పును మరియు ూఈఃఃఖ యొక్క కార్పొరేటైజేషన్ తర్వాత ఆఉఖిం యొక్క సవరించిన పాత్రను కూడా ప్రభావితం చేస్తుంది.

కొత్త డిపిఎస్‌యులుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేటీకరించడం, ప్రైవేట్ డిఫెన్స్ పరిశ్రమలో పారదర్శక కేటాయింపును సులభతరం చేయడానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ రేటింగ్ మరియు ఎవాల్యుయేషన్ ప్రమోషన్‌ను కూడా అందిస్తుంది.

ఈ అమరికతో పాటు ఆటోమేషన్ మరియు ప్రామాణిక QA ప్రక్రియల డిజిటలైజేషన్ DGQAతో డిఫెన్స్ ఇండస్ట్రీ నిశ్చితార్థాన్ని గణనీయంగా మెరుగుపరిచే అవకాశం ఉంది. పునర్వ్యవస్థీకరించబడిన నిర్మాణం మరియు కొనసాగుతున్న క్రియాత్మక సంస్కరణలు భారతీయ ప్రమాణాల లభ్యతతో/ దేశంలోని తయారీదారులకు మార్గనిర్దేశం చేయడానికి సమానమైన 'ఆత్మనిర్భర్ భారత్' కింద స్వదేశీకరణ డ్రైవ్‌కు ఊపునిస్తాయి మరియు ఇది అధిక నాణ్యత కలిగిన అర్హత కలిగిన రక్షణ ఉత్పత్తుల ఎగుమతిని కూడా పెంచుతుంది.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అధ్యక్షుడిని పిలిచిన CPWD

న్యూఢిల్లీ, మార్చి 28:CPWD (2022 మరియు 2023 బ్యాచ్‌లు) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల బృందం ఈరోజు (మార్చి 28, 2024) రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముని కలిసింది.

ఇంజనీర్లను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ, యువ ఇంజనీర్లుగా, వాతావరణ మార్పు మరియు గ్లోబల్ వార్మింగ్ యొక్క బెదిరింపుల గురించి వారికి తెలుసునని మరియు పర్యవసానంగా ఇంధన-సమర్థవంతమైన పరిష్కారాలను అవలంబించాల్సిన అవసరం ఉందని అన్నారు. వారు సృష్టించే భవనాలు, రోడ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు స్థిరమైన, శక్తి-సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైనవి. వారు అభివృద్ధి చెందుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలిగేలా వారి విధానంలో వినూత్నంగా ఉండాలి. త్రీడీ ప్రింటింగ్ యుగంలో బిల్డింగ్ టెక్నాలజీలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని ఆమె అన్నారు. అవస్థాపన మరియు నిర్మాణ ప్రాజెక్టులు ఇప్పుడు వాతావరణ అనుకూలత మరియు శక్తి-సమర్థవంతంగా చేయవచ్చు. హరితహారం నిర్మాణం నేటి అవసరం. వినూత్న నిర్మాణ పద్ధతులు ఈ రంగాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఖచ్చితత్వంతో డిజైన్లను రూపొందించడం ద్వారా, వారు సంప్రదాయ నిర్మాణం యొక్క సరిహద్దులను విచ్ఛిన్నం చేయవచ్చు. వారు నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా సరైన వనరుల వినియోగం ద్వారా వ్యర్థాలను తగ్గించడాన్ని కూడా నిర్ధారిస్తారు.

యువ ఇంజనీర్‌లు గోతులతో పని చేయవద్దని, సహకార, ముందుకు చూసే మరియు సాంకేతికతతో నడిచే విధానాన్ని అవలంబించాలని రాష్ట్రపతి సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రోబోలు, డ్రోన్‌లు వంటి కొత్త మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు సాంప్రదాయ ఆలోచనలకు విఘాతం కలిగిస్తున్నాయని ఆమె అన్నారు. అయినప్పటికీ, ఇవి సామర్థ్యాన్ని పెంచడానికి మరియు మెరుగుపరచడానికి, ప్రక్రియలను ఆటోమేట్ చేయడానికి మరియు ఆప్టిమైజ్ చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి మరియు వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి ఉపయోగించవచ్చు. శ్రేష్ఠత కోసం కృషి చేయాలని మరియు మెరుగైన, పచ్చదనం మరియు మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించేందుకు అర్థవంతమైన సహకారం అందించాలని ఆమె వారిని కోరారు.

ఎన్నికలు పూర్తయ్యే వరకూ తనను పిలవొద్దు

- ఈడీ అధికారులను కోరిన తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రా

న్యూ డిల్లీ మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘన కేసులో తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రా మరోసారి ఈడీ విచారణను దాటవేశారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మహువాకు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆమె ఇవాళ విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే, నేడు విచారణకు మహువా హాజరుకావడం లేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కృష్ణానగర్ నుంచి పోటీ చేస్తున్న మహువా.. ఎన్నికలు పూర్తయ్యే వరకూ తనను పిలవొద్దని ఈడీ అధికారులను కోరినట్లు తెలిసింది.కాగా, ప్రశ్నలకు ముడుపుల కేసులో ఇంతకుముందు రెండు సార్లు మహువాకు ఈడీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ రెండు సార్లూ ఆమె విచారణకు హాజరుకాలేదు. ఇదే కేసులో మహువా మొయిత్రాపై యాంటీ కరప్షన్ అంబుడ్స్‌మన్ లోక్‌పాల్ సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఆరు నెలల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టంచేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న సీబీఐ గత శనివారం మహువా నివాసాల్లో, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఇంతలోనే ఈడీ ఆమెకు బుధవారం మూడోసారి సమన్లు పంపింది. గురువారం విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త దర్శన్ హీరానందానికి కూడా సమన్లు పంపింది.

ఆర్మీ కమాండర్లు ఆలోచనాపరమైన సమస్యలను, సమీక్ష మరియు మొత్తం భద్రతా పరిస్థితిని అంచనా

న్యూఢిల్లీ, మార్చి 28:ఆర్మీ కమాండర్ల కాన్ఫరెన్స్, మొదటగా 2024 సంవత్సరానికి హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించబడుతుంది, వర్చువల్ మోడ్‌లో కాన్ఫరెన్స్ 28 మార్చి 2024న షెడ్యూల్ చేయబడుతుంది మరియు ఆ తర్వాత 01వ మరియు 02 ఏప్రిల్ 2024న న్యూఢిల్లీలో ఫిజికల్ మోడ్‌లో నిర్వహించబడుతుంది. శ్రీ రాజ్‌నాథ్ సింగ్, గౌరవనీయులైన రక్షా మంత్రి సమావేశంలో సీనియర్ సైనిక నాయకత్వంతో కూడా ప్రసంగిస్తారు మరియు సంభాషిస్తారు. సంభావిత సమస్యలను, సమీక్ష మరియు మొత్తం భద్రతా పరిస్థితిని అంచనా వేయడానికి భారత సైన్యం యొక్క అత్యున్నత నాయకత్వానికి ఈ సమావేశం కీలక వేదికగా పనిచేస్తుంది. భవిష్యత్ దిశలో కోర్సును చార్ట్ చేయడానికి, ముఖ్యమైన విధాన నిర్ణయాలను సులభతరం చేసే కీలక ప్రాధాన్యతలను ఇది నిర్దేశిస్తుంది.మార్చి 28, 2024 నుండి, కాన్ఫరెన్స్‌కు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (ఆూూ), జనరల్ మనోజ్ పాండే న్యూఢిల్లీలో అధ్యక్షత వహిస్తారు, ఆర్మీ కమాండర్లు వారి సంబంధిత కమాండ్ హెడ్‌క్వార్టర్స్ నుండి వర్చువల్ మోడ్‌లో పాల్గొంటారు. ఫీల్డ్ ఆర్మీ మరియు అనుభవజ్ఞుల సంక్షేమంపై ప్రభావం చూపే క్లిష్టమైన ఎజెండాలపై చర్చ ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న భౌగోళిక రాజకీయ ప్రకృతి దృశ్యం మరియు జాతీయ భద్రతకు సంబంధించిన పరిణామాలపై విశిష్ట విషయ నిపుణులచే చర్చలు కూడా ఈ సమావేశంలో ఉంటాయి.

01 ఏప్రిల్ 2024న ఫిజికల్ మోడ్‌లో ప్రవర్తన సమయంలో, సైన్యం యొక్క అగ్ర నాయకత్వం ఇంటెన్సివ్ మేధోమథన సెషన్‌లలో పాల్గొంటుంది. సెషన్‌లు కార్యాచరణ ప్రభావాన్ని పెంపొందించడం, ఆవిష్కరణ మరియు అనుకూలత యొక్క సంస్కృతిని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యత మరియు భవిష్యత్ సవాళ్లకు సంసిద్ధతను నిర్ధారించడానికి శిక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం లక్ష్యంగా ఉంటాయి. సైనికులు మరియు వారి కుటుంబాల జీవన నాణ్యతను పెంపొందించే లక్ష్యంతో సేవా సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన సమస్యలను కూడా మేధోమథనం సెషన్‌లో పొందుపరచబడుతుంది. దీని తర్వాత ఆూూ అధ్యక్షతన ఆర్మీ గ్రూప్ ఇన్సూరెన్స్ యొక్క ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరుగుతుంది మరియు ఆర్థిక నిర్వహణ రంగంలో పలువురు నిపుణులు హాజరవుతారు. సేవలో ఉన్న సైనికులు, అనుభవజ్ఞులు మరియు వారి కుటుంబాల ఆర్థిక భద్రత కోసం వివిధ సంక్షేమ చర్యలు మరియు పథకాలపై కమిటీ చర్చించనుంది.

02 ఏప్రిల్ 2024న, గౌరవనీయులైన రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రసంగం చేస్తారు. ఆర్మీ యొక్క సీనియర్ శ్రేణిని కూడా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జనరల్ అనిల్ చౌహాన్, నావల్ స్టాఫ్ చీఫ్, అడ్మిరల్ ఖీ హరి కుమార్ మరియు ఎయిర్ స్టాఫ్ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎఖీ చౌదరి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ సెక్రటరీ మరియు డిఫెన్స్ మినిస్ట్రీకి చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా హాజరవుతారు.

కారు గోదాంలో అగ్ని ప్రమాదం.. గండిపేటలో ఘటన

హైదరాబాద్, మార్చి 28:రంగారెడ్డి జిల్లా గండిపేట సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఖానాపూర్‌లోని ఓ కారు గోదాములో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చెలరేగడంతో గోదాములో ఉన్న 25 కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీ అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు వ్యాపించాయి.

దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారు. కాగా, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జస్టిస్ రీతూ రాజ్ అవస్థీ భారత లోక్‌పాల్ న్యాయ సభ్యునిగా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 28:జస్టిస్ రీతు రాజ్ అవస్థి లోక్‌పాల్ న్యాయ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.భారత లోక్‌పాల్ చైర్‌పర్సన్ జస్టిస్ ం. ఓ. ఖాన్విల్కర్ చేత ప్రమాణం చేయించారు.

లోక్‌పాల్ సభ్యుడిగా శ్రీ పంకజ్ కుమార్ మరియు శ్రీ అజయ్ టిర్కీ ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిలీ లోని లోక్‌పాల్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఈరోజు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

కొత్త నియామకాలు ఇప్పటికే ఉన్న ఇద్దరు జ్యుడీషియల్ సభ్యులుగా జస్టిస్ ఖ. ఐ. మొహంతి మరియు జస్టిస్ అభిలాష కుమారి మరియు ముగ్గురు సభ్యులు శ్రీ ఆ. ఐ. జైన్, శ్రీమతి. అర్చన రామసుందరం మరియు శ్రీ మహేందర్ సింగ్ 26 మార్చి 2024న లోక్‌పాల్‌లో పదవీకాలం పూర్తి చేశారు.

శ్రీ జస్టిస్ రీతు రాజ్ అవస్థి, భారత లోక్‌పాల్‌లో జ్యుడీషియల్ మెంబర్‌గా చేరడానికి ముందు, 22వ లా కమిషన్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్‌గా పనిచేశారు. అంతకు ముందు కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

శ్రీ పంకజ్ కుమార్ గుజరాత్ కేడర్ నుండి 1986 బ్యాచ్ ఎఐఎస్ అధికారి. భారత లోక్‌పాల్ సభ్యుడిగా చేరడానికి ముందు, అతను గుజరాత్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు.

శ్రీ అజయ్ టిర్కీ మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 1987 బ్యాచ్ ఎఐఎస్ అధికారి. భారత లోక్‌పాల్ సభ్యునిగా చేరడానికి ముందు, అతను భారత ప్రభుత్వ భూ వనరుల శాఖ కార్యదర్శిగా పనిచేశాడు.

శ్రీ ప్రవీణ్ కుమార్ శ్రీవాస్తవ, సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ మరియు సిబిఐ మరియు ఇడి ఇతర సీనియర్ అధికారులు కూడా వేడుకకు హాజరయ్యారు.

కెపాసిటీ మించి బస్సు ఎక్కిన ప్రయాణికులు.. ఊపిరాడక వ్యక్తి మృతి

న్యూఢిల్లీ, మార్చి 28:కిక్కిరిసిపోతున్న ఆర్టీసీ బస్సు ఎక్కడంతో ఓ ప్రయాణికుడు ప్రాణాలు కోల్పోయాడు. అసలే ఎండకాలం ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటే.. బస్సులో కెపాసిటీకి మించి జనాలు ఎక్కడంతో ఊపిరాడక మరణించాడు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గురువారం ఈ విషాద ఘటన చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌కు చెందిన బోగం సాంబయ్య (65) పనిమీద మెట్‌పల్లి వచ్చాడు. గురువారం తిరిగి నిజామాబాద్ వెళ్లేందుకు హుజూరాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు (టీఎస్ 02యూసీ5946) ఎక్కాడు. అయితే బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కారు. అసలే ఒకవైపు ఎండ వేడిమితో ఉక్కబోత ఉండగా.. మరోవైపు బస్సులో కెపాసిటీ మించి ప్రయాణికులు ఎక్కడంతో సాంబయ్య ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. వెంకట్రావుపేట సమీపం వరకు వెళ్లకముందే ఊపిరాడక అస్వస్థతకు గురయ్యాడు. సాంబయ్య పరిస్థితిని గమనించిన తోటి ప్రయాణికులు అప్రమత్తమై బస్సును పక్కకు ఆపించారు. అంబులెన్స్ ద్వారా మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే సాంబయ్య మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

ముసుగులతో బ్యాంకులోకి చొరబడిన వ్యక్తులు.. గాల్లోకి కాల్పులు జరిపి లక్షల్లో దోపిడీ

జైపూర్, మార్చి 28: ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు బ్యాంకులోకి చొరబడ్డారు. వెంట తెచ్చిన తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపారు. కస్టమర్లను, బ్యాంకు సిబ్బందిని బెదిరించారు. పది లక్షలకుపైగా డబ్బును దోచుకున్నారు. రాజస్థాన్‌లోని బరన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ముఖానికి ముసుగు వేసుకుని బైకులపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బద్‌గాన్ గ్రామంలోని యూకో బ్యాంకులోకి ప్రవేశించారు. తమ చేతుల్లోని తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపారు. కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేశారు. బ్యాంకు సిబ్బందిని బెదిరించి రూ.10.75 లక్షలు దోచుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు.కాగా, ఈ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఆ బ్యాంకుకు చేరుకున్నారు. నేలపై పడి ఉన్న ఖాళీ తూటాల షెల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగలను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

హిర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం

-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద కుటుంబాలకు రంజాన్ వంట సామగ్రి పంపిణీ

కరీంనగర్, మార్చి 28: (నేటినిజం ప్రతినిధి) నగరంలోని 17, 18, 19 డివిజన్లలో హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో పేదలకు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బియ్యం వంట సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం నగరంలోని రేకుర్తి శేఖాన్ నగర్, షేకాబి కాలనీ, సాలంపుర, సాలెహా నగర్ లలో హిర ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ అబూ బకర్ ఖాలీద్ ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాస దీక్షలు పాటించే 200 పేద కుటుంబాలకు బియ్యం, వంట సామగ్రిని అందించామని చెప్పారు. రంజాన్ మాసం దాన, ధర్మాల మాసమని, ధనికులపై పేదలకు హక్కు కల్పించిన ధర్మం ఇస్లాం మాత్రమే నన్నారు. ఈనెలలో ఉపవాస దీక్షలు పాటించే ఏవ్యక్తి కైనా మంచి నీళ్లు మొదలు పండ్లు, డ్రైఫ్రూట్స్, వంట సామగ్రి రూపంలో సాయం అందించే వారికి సైతం ఉపవాస దీక్షలు పాటించినంత పుణ్యం లభిస్తుందని మహానీయ మహమ్మద్ ప్రవక్త సల్లం సెలవిచ్చారని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ ఈబృహత్తర కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం, తమకు ఈ పుణ్య కార్యంలో బాగస్వామ్యులు చేయడం సంతోషాదాయకమన్నారు. హిర ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ నగర మున్సిపల్ డివిజన్లతో పాటు ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పల్లెల్లో సుమారు1400 కుటుంబాల్లో రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. హీర ఫౌండేషన్ కరీంనగర్, మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ శాఖలకు పెద్ద ఎత్తున జకాత్, సద్ఖాత్, అతియా, ఫిత్రాల రూపంలో విరాళాలు అందించి మారుమూల ప్రాంతాల్లో నివసించే పేదలకు సాయం అందించే యజ్ఞంలో బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9346355306ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హీర ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ అబూ బకర్ ఖాలీద్, హాఫిజ్ అహ్మద్ హిప్జి, హాఫిజ్ ఫరీదోద్దీన్, కలీం షరీఫ్, మహమ్మద్ రఫీ, ముఖరం, అబ్దుల్ రాఫె, ముఫ్తి ఇంతియాజ్, కొత్తపల్లి కాంగ్రెస్ నేత ఖాజా ఖాన్, సయీద్ మౌల్వీసాబ్, హాఫిజ్ హమీద్, ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి సాధించడానికి లింగ న్యాయం మరియు మహిళల ఆర్థిక న్యాయం కీలకం

న్యూఢిల్లీ, మార్చి 28:వైస్ ప్రెసిడెంట్, జగదీప్ ధంఖర్ ఈ రోజు "మహిళలను సాధికారత చేయడం అనేది మన ప్రపంచం యొక్క వర్తమానం మరియు భవిష్యత్తులో పెట్టుబడి" అని నొక్కి చెప్పారు.

ఈరోజు భారత్ మండపంలో 40 సంవత్సరాల ఈఒూ ముగింపు సందర్భంగా ఈఎఅఅఎ లేడీస్ ఆర్గనైజేషన్ సభ్యులను ఉద్దేశించి శ్రీ ధన్‌ఖర్ ఇలా సూచించారు "సమాన అవకాశాలను ప్రోత్సహించడం ద్వారా, అడ్డంకులను విచ్ఛిన్నం చేయడం మరియు మహిళల గొంతులు మరియు విజయాలను విస్తరించడం ద్వారా, మేము ఒక సమాజాన్ని సృష్టిస్తాము. ఉత్తమమైనది మరియు మరింత న్యాయమైనది మాత్రమే కాదు, సంపన్నమైనది మరియు స్థిరమైనది కూడా".

లింగ సమానత్వం మరియు మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని న్యాయమైన మరియు ప్రగతిశీల సమాజం యొక్క ప్రాథమిక సూత్రాలుగా గుర్తించిన ఉపాధ్యక్షుడు, లింగ తటస్థ పర్యావరణ వ్యవస్థను ప్రారంభించడాన్ని ప్రశంసించారు మరియు సాయుధ దళాలలో మహిళలకు శాశ్వత కమిషన్ మరియు ప్రవేశం వంటి ఇటీవలి ధృవీకరణ కార్యక్రమాల శ్రేణిని గమనించారు. సైనిక్ పాఠశాలల్లోని బాలికలు.

లింగ సమానత్వం మరియు మహిళా సాధికారత కోసం 'నారీ శక్తి వందన్ అధినియం'ను పార్లమెంట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఆమోదించడాన్ని ప్రస్తావిస్తూ, శ్రీ ధన్‌ఖర్ దీనిని భారత రాజకీయాల్లో ఒక నిశ్చయాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. ఆ ''పితృస్వామ్య మనస్తత్వాన్ని'' మార్చడానికి పార్లమెంటులో ఎక్కువ మంది మహిళలు సహాయపడతారని ఆయన అన్నారు.

మహిళలను 'ప్రాక్సీ అభ్యర్థులు'గా భావించడం మరియు మూస పద్ధతిని కొట్టిపారేసిన ఉపరాష్ట్రపతి, మా చంద్రయాన్ మిషన్‌లో మహిళా శాస్త్రవేత్తలు పోషించిన నాయకత్వ పాత్రను నొక్కిచెప్పారు మరియు నేడు మహిళలు సమాజంలో తమ సముచిత స్థానాన్ని తిరిగి పొందుతున్నారని మరియు ఇకపై వారి మగ కుటుంబంచే నియంత్రించబడదని ఉద్ఘాటించారు. సభ్యులు.

లింగ న్యాయం మరియు సుస్థిర అభివృద్ధికి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఎత్తిచూపుతూ, శ్రీ ధంఖర్ ''సుస్థిర అభివృద్ధిని సాధించడంలో లింగ న్యాయం మరియు మహిళల ఆర్థిక న్యాయం కీలకం'' అని అభిప్రాయపడ్డారు. ఎక్కువ మంది మహిళలు పని చేస్తే, ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

ఆర్థిక జాతీయవాదానికి మహిళలను సహజ రాయబారులుగా పేర్కొంటూ, ఆర్థిక జాతీయవాదాన్ని అందరూ అనుసరించాలని శ్రీ ధంఖర్ ఉద్బోధించారు. ఉపరాష్ట్రపతి "ఏ దేశం దాని జాతీయవాదం మరియు సంస్కృతికి దాని అన్ని కోణాల్లో స్థిరమైన నిబద్ధత లేకుండా ఎదగదు" అని నొక్కిచెప్పారు. ఆర్థిక జాతీయవాదం వృద్ధికి ప్రాథమికంగా ముఖ్యమైనదని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఓ జాతీయ అధ్యక్షురాలు సుధా శివకుమార్, ఎఫ్ఎల్‌వో సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

కర్ణాటక ఆర్టీసి బస్సులో మహిళా ప్రయాణికురాలికి షాకింగ్ అనుభవం

-బస్సులో తన వెంట తీసుకెళ్తున్న చిలుకలకు ఏకంగా రూ.444 టికెట్ కొట్టిన కండక్టర్
-మహిళ తో సహా ఒక్కసారిగా నోరెళ్లబెట్టిన బస్సులోని ప్రయాణికులు

బెంగళూరు 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలికి షాకింగ్ అనుభవం ఎదురైంది. బస్సులో తన వెంట తీసుకెళ్తున్న చిలుకలకు కండక్టర్ ఏకంగా రూ.444 టికెట్ కొట్టాడు. ఇది చూసి ఆ మహిళ సహా బస్సులోని ప్రయాణికులంతా ఒక్కసారిగా నోరెళ్లబెట్టారు.

ఈ అంశం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.ఓ మహిళ బుధవారం ఉదయం బెంగళూరు నుంచి మైసూర్ కు కేఎన్ఆర్‌టీసీ బస్సులో ప్రయాణించింది. ఆ సమయంలో మనవరాలితోపాటు నాలుగు చిలుకలున్న పంజరాన్ని తన వెంట తీసుకుని వెళ్తోంది. అయితే, ప్రభుత్వ పథకాల్లో ఒకటైన 'శక్తి' ద్వారా మహిళకు తన మనవరాలికి కండక్టర్ ఉచిత టికెట్ ఇచ్చాడు. కానీ, నాలుగు చిలుకలకు మాత్రం టికెట్ కొట్టాడు. ఒక్కో చిలుకకు రూ.111 చొప్పున నాలుగిటికి మొత్తం రూ.444 ఇవ్వాలని సూచించాడు. ఇది చూసిన ఆ మహిళ షాక్ అయ్యింది. ఇదేంటి అని ప్రశ్నించింది. అయితే, నిబంధనల ప్రకారమే తాను టికెట్ కొట్టినట్లు సదరు కండక్టర్ వివరించారు. చిలుకలను బాలలుగా పరిగణిస్తూ ఛార్జీ వసూలు చేశాడు.ప్రయాణికులు తమతో తీసుకెళ్లే జంతువులు, పక్షులకు సగం టికెట్ ధర చెల్లించాలని కేఎన్ఆర్‌టీసీ అధికారులు తెలిపారు. అలా తీసుకోని పక్షంలో ప్రయాణికులకు వారి ప్రయాణ టికెట్ ధరలో పది శాతం జరిమానా విధిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించి టికెట్ ఇవ్వని కండక్టర్‌పై కూడా చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

BRO లడఖ్‌లోని వ్యూహాత్మక నిమ్ము-పదం-దర్చా రహదారిని కలుపుతుంది

న్యూఢిల్లీ, మార్చి 28:బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మార్చి 25, 2024న లడఖ్‌లోని వ్యూహాత్మక నిమ్ము-పదమ్-దర్చా రహదారిని అనుసంధానం చేసింది. ఈ 298-కిమీల రహదారి మనాలి నుండి లేహ్ వరకు దార్చా మరియు నిమ్ము ద్వారా కార్గిల్ - లేహ్ హైవేపై కలుపుతుంది. లడఖ్‌ను లోతట్టు ప్రాంతాలకు కలిపే మనాలి-లేహ్ మరియు శ్రీనగర్-లేహ్ కాకుండా ఈ రహదారి ఇప్పుడు మూడవ అక్షం.

నిమ్ము-పదం-దర్చా రహదారి దాని వ్యూహాత్మక ప్రాముఖ్యతను పొందింది, ఇది ఇతర రెండు గొడ్డళ్లతో పోలిస్తే ఇది చిన్నదిగా ఉండటమే కాకుండా, ఒక పాస్‌ను మాత్రమే దాటుతుంది; షింకున్ లా (16,558 అడుగులు) సొరంగం పనిని ఃఖీూ ప్రారంభించబోతున్నారు. ఇది లడఖ్ ప్రాంతానికి అన్ని వాతావరణ కనెక్టివిటీని కలిగి ఉండే రహదారికి దారి తీస్తుంది.

కనెక్టివిటీ రక్షణ సంసిద్ధతను బలోపేతం చేస్తుంది మరియు జంస్కార్ లోయలో ఆర్థిక అభివృద్ధికి ఊతాన్ని అందిస్తుంది.

డిజి బోర్డర్ రోడ్స్ లెఫ్టినెంట్ జనరల్ రఘు శ్రీనివాసన్ మాట్లాడుతూ, జనవరిలో, జంసాకర్ సదిగడ్డకట్టడంతో, పరికరాలు మరియు సిబ్బందిని సమీకరించి, కనెక్టివిటీని ఏర్పాటు చేసే పనిని పూర్తి చేసినట్లు చెప్పారు. రోడ్డుపై బ్లాక్ టాపింగ్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. షింకున్ లా టన్నెల్ నిర్మాణం ప్రారంభమవడంతో, లడఖ్‌కు మూడవ అన్ని వాతావరణ అక్షం ఏర్పాటు చేయబడుతుంది.

Print